بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 10

సంచిక : 22

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

29 మే 2025 క్రీ. శ. 29 హిజ్రత్ 1404 హి. శ.

30 జుల్ ఖాయిదా 1446 హి.ఖ.


## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృఢ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధి కారులుగా (ఖలీఫాలుగా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధి కారులు గా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితి లో మార్చి వేయును. వారు నన్ను ఆరాధిం తురు. నాకు ఎవరిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవరైన కృతఘ్నత తెల్పినచో వీరే అవిధేయత తెల్పువారు. **(అన్నూర్ :56)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ

**మీరు సాధువులుగా, పవిత్రులుగా, పరిశుద్ధులుగా, సత్యవాదులుగా మారుము. మీలో కొంచమైన కపటము మిగిలియున్నను అది మీలో నున్న ప్రకాశమునంతటిని కనుమరుగు చేయును.**

**సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశం.**

మనస్ఫూర్తిగా దానిని అమలు చేయనంత వరకు కేవలము నోటితో బైఅత్ పదాలు పలుకుట నిష్ప్రయోజనమేనని భావించుము. ఎవడేని నా బోధనను మనస్ఫూర్తిగా అమలు పరచినచో అతడు నా గృహములో ప్రవేశించబడును. ఆ గృహవాస్తవ్యులను గూర్చి దైవం తన వాక్కుతో ఇలా వాగ్దానం చేసెను. **ఇన్నీ ఉ హాఫిజు కుల్లమన్ ఫిద్దార్.** అనగా నీ గృహ నాలుగు గోడల మధ్య నున్న ప్రతి ఒక్కరిని నేను రక్షించెదను. మట్టి పెంకలతో నిర్మించుకున్న నా గృహములో నివాస ముంటున్న వారే నా గృహ వాస్తవ్యులని మీరు ఇక్కడ భావించకుము. నన్ను పూర్తిగా అనుసరించు వారు కూడ నా ఆధ్యాత్మిక గృహ వాస్తవ్యులుగా పరిగణింపబడుదురు. అనుసరించుటకు ఈ నిబంధనలు గలవు. సర్వాధికారము గల, సర్వము సృష్టించి, స్థిరపర్చిన దేవుడొకడు ఉన్నాడని వారు విశ్వసించవలెను. తన సుగుణాలలో అతడే ఆది, అంతము, అచంచలుడు. అతడొకరికి సంతానుడు కాడు, అతడికి సంతానం లేదు. అతడు దు:ఖములకు, శిలువనెక్కుటకు, మరణమునకు అతీతుడు. అతడు దూరమున్నను దగ్గరుండును. దగ్గరున్నను దూరముండును. అతడు ఒక్కడున్ననూ అతడి మహిమలు అనేకములు. మానవునిలో వచ్చిన ఒక నూతన మార్పునకు అనుగుణముగా అతడు కూడ ఒక నూతన రూపము నందు గోచరించును. ఒక నూతన మహత్యము ద్వారా అతనితో వ్యవహరించును. తనలో వచ్చిన మార్పును బట్టి మానవుడు దైవంలో కూడ మార్పును చూస్తాడు. అలా అని ఆ దైవంలో ఎలాంటి మార్పు రాదు. పైగా అతడు ఆది నుండి అచంచలుడు మరియు పరిపూర్ణుడు. కాని మానవుని పరివర్తనం చెందు సమయంలో సన్మార్గము నవలంభించినపుడు దేవుడు కూడ ఒక క్రొత్త రూపములో అతనికి దర్శనమిచ్చును. మానవునిచే బహిర్గతమగు వివిద రకాల అభ్యున్నతి స్తితుల యందు శక్తిస్వరూపమైన దైవాభ్యున్నతి కూడ తన మహత్యము చూపును. ఎక్కడైతే అద్భుతమైన మార్పు సంభవించునో అక్కడే అతడు మహాద్భుతశక్తిని ప్రదర్శించును. అద్భుతాలకు, మహిమలకు మూలము ఒక్కటే, ఆ మూలమే అల్లాహ్. అతడే మన పరంపర యొక్క నిబంధన. అతనిని విశ్వసించుము. తమ వ్యక్తిత్వంపై, తమ విశ్రాంతులపై, తమ సత్సంబంధాలపై అతనికే ప్రాధాన్యత నిమ్ము. ఆచరణా త్మకముగా, సాహసోపేతంగా అతని మార్గములో స్వచ్చతను, విధేయతను ప్రదర్శించుము. ప్రపంచీకులు తమ సాధనాలపై, సత్సంబంధీకులపై అతనికి ప్రాధాన్యతనివ్వరు. కావున మీరతనికి ప్రాధాన్యత నివ్వుము. ఫలితముగా ఆకాశమునందు మీరతని వర్గీయులుగా లిఖించబడుదురు. అనుగ్రహ సంకేతములను ప్రదర్శించడం అనాదిగా కొనసాగుచున్న దైవ సాంప్రదాయం. ఈ సాంప్రదాయంలో మీరు భాగస్వాములు కావచ్చును, అందుకు మీకు అతనికి మధ్య ఎలాంటి దూరం ఉ ండకూడదు. ఆపై మీ అభీష్టమే అతని అభీష్టముగా, మీ ఆకాంక్షలే అతని ఆకాంక్షలుగా మారవలెను. మీరు అన్ని వేళలలో, అన్ని స్థితులలో అది జయంలోనైనను, అపజయంలోనైనను అతని ఆస్థానములోనే శిరస్సు వంచవలెను. ఫలితముగా కోరినట్లు చేయబడును. ఒకవేళ మీరిట్లు నడుచుకున్నచో చాలా కాలంగా తన ముఖమును దాచుకున్న ఆ అల్లాహ్ మీలో దర్శనమిచ్చును. కావున ఇందుకు అనుగుణముగా నడుచుకుంటూ అతని అభీష్టమును కోరువారు, దైవనియోగము పట్ల కోపగించుకోనివారు మీలో ఎవరైన వున్నారా?. కనుక మీరు ఆపదలను చూసి ఇంకా ముందడుగు వేయుము. అదే మీ ప్రగతికి వారధి అగును. అల్లాహ్ ఏకేశ్వరోపాసనమును భూమండలంపై వ్యాపింపజేయుటకు తమ శక్తిసామర్థ్యములంటినితో ప్రయత్నించుము. అతని దాసులను కనికరించుము. వారిని మాటలతో గాని, చేతులతో గాని, మరే విధముగా నైన ఇబ్బందులకు గురి చేయకుము. ప్రాణులకు మేలు కల్గించుటకు ప్రయత్నించుము. మీ ఆధినములో ఉన్నవారిపై గాని, ఇతరులపై గాని గర్వమును ప్రదర్శించకుము. ఇతరులు దూషించినను మీరు ఎవరిని దూషించకుము. సామాన్యుడిగా, సహనశీలుడిగా, సత్సంకల్పముతో మానవజాతిపట్ల సానుభూతుడిగా నిలవుము. తద్వారా స్వీకరించబడుదురు. సానుభూతిని చూపువారు ఎందరో గలరు, కాని వారు అంతర్గతముగా తోడేలు లాంటివారు. బాహ్యముగా సాధవులుగా కనబడువారు అనేకులు గలరు, కాని వారు అంతర్గతముగా సర్పాల లాంటివారు. కనుక అంతర్గత, బహిర్గతల స్థితులు ఒకటి కానంత వరకు మీరు అతని సన్నిధిలో స్వీకరించబడరు. ఉన్నతులై అల్పులను కనికరించుము కాని, వారిని కించపరుచకుము. విద్వాంసులై అజ్ఞానులకు ఉపదేశించుము. కాని, ఆడంబరముతో పరిహసించకుము. ధనవంతులై పేదలకు సహకరించుము కాని, నిన్ను నీవు పొగడుకుంటూ గర్వించకుము. వినాశక మార్గాలకు భయపడుము. దైవభీతిని కల్గియుండుము మరియు ధార్మికతను అవలంభించుము. ప్రాణులను పూజించకుము. తమ ప్రభువు వైపు పూర్తిగా మరలుము. ప్రపంచము పట్ల అయిష్టమును వ్యక్తపర్చుము. అతనికే అంకితమైపోవుము. అతని కొరకే జీవించుము. అతడు పవిత్రుడైనందున అపరిశుభ్రతలన్నింటిని, పాపములన్నింటిని అతని కొరకే విడనాడుము. నీవు రాత్రియంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి ఉదయం సాక్ష్యమివ్వ వలెను. నీవు పగలంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి రాత్రి సాక్ష్యమివ్వ వలెను. ప్రపంచీకుల శాపనార్థములకు భయపడకుము. అవి చూస్తుండగానే పొగ మాదిరిగా మాయమగును. అవి పగలును రాత్రిగా మార్చలేవు. కావున మీరు అల్లాహ్ శాపమునకు భయపడుము. అది ఆకాశము నుండి పడును. అది ఎవరిపైపడునో వారి ఇహపరలోకములను నాశనం చేయును. మీరు కపటమును అవలంభించి తమను తాము కాపాడుకోలేరు. ఎందుకనగా మీ ఆరాధ్యదైవమైన ఆ భగవంతుడి దృష్టి మానవుని పాతాళమును కూడ చూచును. మీరు అతనిని మోసగించగలరా?. కనుక మీరు సాధువులుగా, పవిత్రులుగా, పరిశుద్ధులుగా, సత్యవాదులుగా మారుము. మీలో కొంచమైన కపటము మిగిలియున్నను అది మీలో నున్న ప్రకాశమునంతటిని కనుమరుగు చేయును. మీలో ఏ కోణ లోనైన గర్వము, కపటము, స్వార్థము, అలసత్వము ఉ న్నచో మీరు స్వీకరించబడుటకు అర్హులు కారు. మీరు కేవలం కొన్ని విషయములనాచరించి మా వంతు పని మేము చేసితిమని భావించి తమను తాము మోసగించుకోకుము. ఎందుకనగా మీలో సంపూర్ణ పరివర్తనం రావాలని అల్లాహ్ ఆశిస్తున్నాడు. అతడు మీ నుండి ఒక మరణంను కోరుచున్నాడు. తద్వారా అతడు మిమ్ము జీవింపజేయును. కనుక మీరు తొందరగా పరస్పరము సంధి చేసుకొనుడు, మీ సోదరుల దోషములను క్షమించుము. తన సోదరునితో సంధికి రాజీపడని వాడు జిత్తులమారి. అతడు నాశనము చేయబడును. ఎందుకనగా అతడు విభేదాలను సృష్టింస్తున్నాడు. మీరు మీ మనోవాంఛలను అన్ని కోణాల నుండి విడనాడుము. పరస్పర వ్యతిరేకతలను దూరము చేసుకొనుము.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, )**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ఆధారం చేసుకోని ఈ రోజు ఒక ప్రతిదాడిని గూర్చి ప్రస్తావించెదను. ఈ ప్రతిదాడిని సరియ్య ఖుర్తా అని పిలుస్తారు. ఈ ప్రతిదాడి హిజ్రి 6వ సంవత్సరం మొహర్రం 10వ తేదిన జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా రజికు 30 మంది సవారీ సైనికులను అప్పగించి ఖుర్తా వైపు సాగనంపారు.

---

ఇక్కడ అర్థమైన విషయమేమనగా శత్రువు తెగవారు మదీనాపై దాడి చేయుటకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆ ఏర్పాట్లను వినాశనం చేయడం కోసమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ బృందాన్ని పంపించారు. ఈ క్రమంలోనే శత్రువుల మహిళలు మరియు పిల్లల పట్ల సున్నితముగా వ్యవహరిస్తూ వారిని ఏమి అనకుండానే వదిలి వేశారు.

---

ఆ రోజులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిరోజు ఉదయం వేళ సుమామ వద్దకు చేరుకోని సుమామ! ఇప్పుడు ఏమి ఆలోచిస్తున్నావు? అని అడిగి తెలుసుకునే వారు. అందుకు సుమామ " ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒకవేళ మీరు నన్ను హత్యచేయాలనుకున్నచో అందుకు మీకు అధికారం గలదు. ఎందుకనగా నేను ఒక హంతకుడిని. కాని ఒకవేళ మీరు నన్ను విడిచిపెట్టినచో మీరు నన్ను కృతజ్ఞత గలవాడిగా చూసెదరు. అలా కాకుండా ఒకవేళ మీరు హత్యకు పరిహారంగా ధనంను కోరుకున్నచో నేను అట్టి పరిహారంను చెల్లించుటకు సిద్ధముగా ఉన్నాను." అని సమాధానం ఇచ్చేవాడు.

---

ఇస్లాంను స్వీకరించిన తరువాత సుమామ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు. " ఓ రసూలుల్లాహ్ (స)! నేను ఖానా కాబా ప్రదక్షణలు చేయుటకు వెళ్ళుచున్న తరుణంలో మీ అనుచరులు నన్ను ఖైది చేశారు. ఇప్పుడు నేను ఏమి చేయవలెను?. ". అందుకు హుజూర్ (స) అతనికి ఉమ్రా చేయుటకు అనుమతినిచ్చారు. ఆపై దుఆ కూడ చేశారు. అలా సుమామ మక్కా వైపు ప్రయాణించాడు.

---

" ముందుగా పైన ప్రస్తావించినట్లుగా సుమామ బిన్ ఉసాల్ తన ప్రాంతంలో చాలా పేరు గాంచిన వ్యక్తి. అతని ఉత్సాహాభరితమైన ప్రచారం ఫలితముగా యమామ కు చెందిన అనేక మంది ప్రజలు ఇస్లాంను స్వీకరించారు.

---

హజ్రత్ అబూబకర్ రజి గారి ఖిలాఫత్ ప్రారంభ రోజులలో అసత్య ప్రకటన కర్త అయినా ముసైల్మా ను అనుసరించడం వలన యమామకు చెందిన అనేక మంది ప్రజలు ఇస్లాంను వీడినారు. ఆ సమయంలో కూడ సుమామ ఎంతో పటిష్ఠ విశ్వాసంతో ఇస్లాంపై స్థిరముగా ఉండడమే కాకుండా తనలో ఉన్నటు వంటి విశ్వాసభరితమైన ఉత్సాహం వలన అనేక మంది ప్రజలను ముసైల్మా నుండి కాపాడుతూ ఇస్లాం పతాకం క్రింద ఏకం చేశాడు.

---

ఈ రోజు నేను కొంత మంది జనాజ నమాజ్‌లను చదివించుతాను. వాటిలో ఒకరిది ప్రత్యక్ష జనాజ నమాజ్. ప్రత్యక్ష జనాజ గౌ॥ అబ్దుల్ లతీఫ్ ఖాన్ గారిది. వీరు మిడిల్ ఈస్ట్‌కు చెందిన ఒక ప్రాంతానికి అమీర్‌గా వ్యవహరిస్తున్నారు. డిసంబర్ 11వ తేదిన 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 13 డిసంబర్ 2024, ( 13 ఫతహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ఆధారం చేసుకోని ఈ రోజు ఒక ప్రతిదాడిని గూర్చి ప్రస్తావించెదను. ఈ ప్రతిదాడిని సరియ్య ఖుర్తా అని పిలుస్తారు. ఈ ప్రతిదాడి హిజ్రి 6వ సంవత్సరం మొహర్రం 10వ తేదిన జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా రజికు 30 మంది సవారీ సైనికులను అప్పగించి ఖుర్తా వైపు సాగనంపారు.

ఖుర్ తా బనూ బకర్ బిన్ కిలాబ్‌కు చెందిన ఒక తెగ. జరియ్య అనే ప్రాంతానికి సమీపంలో ఉన్నటు వంటి బక్‌రాత్ ప్రాంతంలో ఈ తెగ నివసించేది. ఈ బక్‌రాత్ ప్రాంతం మదీనా నుండి 7 రాత్రుల ప్రయాణ దూరంలో ఉన్నది. ఈ జరియ్య అనేది బనూ కల్లాబ్‌కు చెందిన అతి పురాతనమైన నగరం. గత పురాతన చారిత్రక ఆధారాల పరంగా చూసినచో ఈ నగరం కూడ మదీనా నుండి 7 రాత్రుల ప్రయాణ దూరంలోనే ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ రోజులలో ప్రయాణ దూరం బహుశా తగ్గి ఉండవచ్చును. మరికొన్ని కథనాల దృష్ట్యా ఈ జరియ్యా నగరం మదీనా నుండి 1 లేదా 2 రాత్రుల ప్రయాణ దూరంలోనే ఉన్నట్లుగా తెలుస్తుంది. **(అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పేజి 60, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరత్ ఖాతముున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ, పేజి 663-664)(ఫ్రాంగ్ సీరత్ పేజి 60, 233, జవార్ అకాడిమీ కరాచి) (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 71, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

ఈ ముప్పై మంది అనుచరులలో హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి, హజ్రత్ సలమా బిన్ సలామ రజి, హజ్రత్ హారిస్ బిన్ ఖజమా రజిలు కూడ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ బృంధాన్ని రాత్రివేళ ప్రయాణిస్తూ, పగలు దాచుకుంటూ ఆ ప్రాంతానికి చేరుకోని ఒక్కసారిగా ప్రతిదాడి చేయమని ఆదేశించారు. ఈ క్రమంలో వారు షరబ్బ అనే ప్రాంతానికి చేరుకోగా, ( ఈ షరబ్బ అనే ప్రాంతం నజద్‌కు చెందిన ఒక భాగం) వారికి కొందరు సవారీలు కనిపించారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి వారు ఎవరో తెలుసుకొని రమ్మని తన మిత్రులలో ఒకరిని పంపించారు. ఆ మిత్రుడు వారినుండి సమాచారం సేకరించి వారు ముహారిబ్ తెగకు చెందిన ప్రజలని తెలియజేశాడు. వారు కూడ దగ్గరిలోనే గుడారాలు వేసుకున్నారు. వారి జంతువులను మేతకు వదిలి వేశారు. ముసల్మానులు వారి జంతువులు మేతమేసి నీళ్ళు త్రాగి కూర్చునేంత వరకు వారికి అవకాశాన్ని ఇచ్చారు. ఆ తరువాత ముసల్మానులు వారిపై దాడి చేశారు. వారిలో కొంత మందిని హతమార్చగా, మరి కొంత మంది పారిపోయారు. పారిపోయిన వారిని వెంబడించ లేదు. అనుచరులు రిజ్వానుల్లాహ్‌లు వారి ఒంటెలను, మేకలను ఆధీన పర్చుకున్నారు, వారి మహిళలను వదిలివేశారు. ఆ తరువాత ముసల్మానులు అక్కడి నుండి బయలు దేరినారు. వారికి బనూ బకర్ ప్రజలు కనిపించే అంత దూరం వెళ్ళిన తరువాత హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి హజ్రత్ ఆయిద్ బిన్ బుషర్ రజిను బనూ బకర్ తెగ వారి స్థితిగతులను తెలుసుకోని రమ్మని పంపారు. హజ్రత్ ఆయిద్ రజి తిరిగి వచ్చి హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజికు పరిస్థితులన్నింటిని గూర్చి వివరించారు. ఆ తరువాత హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి తమ మిత్రులతో కలిసి బయలుదేరారు. ఆపై బనూ బకర్ తెగవారిపై ప్రతిదాడి చేశారు. వారిలో నుండి కూడ 10 మంది హతమార్చినారు. వారి ఒంటెలను, మేకలను కూడ తీసుకొచ్చారు. ఆపై మదీనా వైపు వేగంగా తిరుగు ప్రయాణించారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి తమ కొంత మంది సహచరులను మేకలను మేసుకుంటూ వెనకాల రమ్మని సూచించారు. వారు మాత్రం ఒంటెలను తీసుకోని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధి అయినా మదీనాకు చేరుకున్నారు. ఆ తరువాత మేకలు కూడ చేరుకున్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిలో నుండి 5వ భాగంను వేరు చేశారు. ఆ తరువాత మిగిలిన సంపదను

హ్రజత్ ముహమ్మద్ బన్ ముసల్మా రజి గారి అనుచరులలో పంచిపెట్టారు. 10 మేకలకు ఒక ఒంటెను సమానత్వంగా పంచిపెట్టారు.

**(సేకరణ సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 71, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)(ఫ్రాంగ్ సీరత్ పేజి 217, జవార్ అకాడమీ కరాచి)**

ఈ కథనము మొత్తం ఒక చారిత్రక గ్రంథములో ఉన్నది. కాని వివరాలు మాత్రము లేవు. అందుకే బహుశా చాలా పెద్ద అన్యాయం జరిగినట్లు అనిపిస్తుంది. ముందు ముందు వివరాలు కూడ వస్తాయి. మొత్తానికి 150 ఒంటెలు మరియు 3000 మేకలు ఉన్నట్లుగా గలదు. **(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పేజి 60, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఈ ప్రతిదాడి కోసం హ్రజత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి 19 రాత్రులు మదీనా బయటే ఉన్నారు. హిజ్రి 6వ సం॥, మొహర్రం 29వ తేదిన తిరిగి మదీనాకు చేరుకున్నారు. **(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 71, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఈ యుద్ధ వివరాలను గూర్చి అనేక చారిత్రాత్మక గ్రంథాలను పరిశీలించిన తరువాత హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు పేర్కొన్న ఆంశాలు ఈ విధముగా ఉన్నాయి. “ హిజ్రి 6వ సం॥ ప్రారంభమే అయ్యింది. మరియు చంద్రమానం ప్రకారం మొదటి నెల మొహర్రం యొక్క ప్రారంభపు రోజులలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నజద్ ప్రాంతీయుల నుండి ఆందోళనకరమైన సమాచారం అందినది. ఈ ఆందోళన బనూ బక్రూకు జాతికి చెందిన ఒక తెగఅయినా ఖుర్తా తెగ ప్రజల నుండి ప్రారంభమైనది. ఈ తెగవారు మదీనా నుండి 7 రాత్రుల ప్రయాణ దూరంలో ఉన్నటు వంటి నజద్‌కు సమీపంలోని జరియ్య అనే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఆ ఆందోళన కర సమాచారం తెలియగానే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం 30 మంది సవారీలు ఉన్నటు వంటి ఒక బృంధాన్ని తయారు చేసి, తమ సహచరుడైన ముహమ్మద్ బిన్ ముసల్మా రజి గారి నాయకత్వంలో నజద్ వైపు సాగనంపారు. మరోవైపు అల్లాహ్ తాలా కూడ అవిశ్వాసుల గుండెలలో భయాన్ని కల్గించాడు. ఫలితముగా కొద్దిపాటి పోరాటం తరువాతనే శత్రువులు పారిపోయారు. నిజానికి ఆ కాలపు యుద్ధ తంత్రం ప్రకారంగా చూసినచో శత్రువులు పారిపోతూ విడిచిపెట్టిన మహిళలను, పిల్లలను ఖైదీ చేయు అవకాశం ముసల్మానులకు ఉండెను. కాని ముహమ్మద్ బిన్ ముసల్మా రజి శత్రువుల మహిళలను, పిల్లలను ఏమి అనకుండానే వదిలి వేసి, కేవలం వారి సంపదను అనగా ఒంటెలు మరియు మేకలను యుద్ధ సంపదగా సేకరించి, మదీనాకు తిరిగి వచ్చారు. ” **(సీరత్ ఖాతమున్నబియ్యీన్(స), హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 662-663)**

ఇక్కడ అర్థమైన విషయమేమనగా శత్రువు తెగవారు మదీనాపై దాడి చేయుటకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆ ఏర్పాట్లను వినాశనం చేయడం కోసమే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ బృందాన్ని పంపించారు. ఈ క్రమంలోనే శత్రువుల మహిళలు మరియు పిల్లల పట్ల సున్నితముగా వ్యవహరిస్తూ వారిని ఏమి అనకుండానే వదిలి వేశారు.

ఈ క్రమంలోనే సుమామ బిన్ ఉసాల్ ఖైది చేయబడడం మరియు అతడు ఇస్లాంను స్వీకరించు ప్రస్తావన కూడ గలదు. సరియ్య ఖుర్తా నుండి తిరిగి వస్తున్న సమయంలో సుమామ బిన్ ఉసాల్ ఖైది చేయబడ్డాడు. ఈ ఘటన వివరాలను సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇలా పొందుపర్చడం జరిగింది. “ఈ ప్రతిదాడి నుండి అనగా సరియ్య ఖుర్తా నుండి తిరిగి వస్తున్న సమయంలో సుమామ బిన్ ఉసాల్ ఖైది చేయబడ్డాడు. ఈ వ్యక్తి వాస్తవానికి యమామలో నివాసం ఉంటున్నాడు. పైగా ఇతడు బనూ హునైఫాతెగకు చెందిన ప్రభావశీలుడైన నాయకుడు. ఇస్లాం పట్ల అతనికి ఎంతటి విధ్వేషం ఉన్నదనగా, అమాయక ముసల్మానులను పట్టుకొని హతమార్చేవాడు. ఒకానొక సందర్భములో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రాయబారి ఆ ప్రాంతానికి వెళ్ళగా, ఈ సుమామ బిన్ ఉసాల్ యుద్ధ సూత్రాలన్నింటిని ప్రక్కన పెట్టి అట్టి రాయభారిని హతమార్చుటకు ప్రయత్నించాడు. ఇంతటితో ఆగకుండా స్వయముగా ఒకసారి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనే చంపాలని సంకల్పించుకున్నాడు. ముహమ్మద్ బిన్ ముసల్మా రజి గారి బృంధం మార్గ మధ్యలో అనుమాన స్పధముగా ఉన్నటు వంటి ఈ వ్యక్తిని ఖైది చేసి తీసుక వస్తున్నప్పుడు కూడ ఈ వ్యక్తి ఎవరు? అనే విషయం వారికి తెలియదు. వారు కేవలం అనుమానం రావడంతో ఖైది చేశారు. పైగా సుమామ బిన్ ఉసాల్ కూడ ఎంతో తెలివిగా వ్యవహరిస్తూ తాను ఎవరు అనే విషయాన్ని బయట పడనివ్వ లేదు. ఎందుకనగా ఇస్లాంకు వ్యతిరేకముగా అతి భయంకరమైన కుట్రలు చేసిన విషయం అతనికి తెలుసు. కావున ఒకవేళ విరాభిమానం కల్గిన అట్టి బృంధానికి తాను ఎవరో తెలిసినచో బహుశా తనతో కఠినముగా వ్యవహరించేవారు లేదా అక్కడే చంపివేసేవారు. ” ఎందుకంటే అతడు స్వయముగా ముసల్మానులకు నష్టాన్ని చేకూర్చునట్టి ఎన్నో దుష్కార్యములు చేశాడు కావున. “ అయినప్పటికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పట్ల సున్నితముగా వ్యవహరించాలని ఆశించేవాడు. ” అనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నచో వారు నాతో సున్నితముగా వ్యవహరించవచ్చునని ఆలోచించసాగాడు. “ అందుకే అతడు మదీనాకు చేరుకునే వరకు తన గురించి ముహమ్మద్ బిన్ ముసల్మా రజి బృంధానికి తెలియకుండా జాగ్రత పడ్డాడు.

మదీనా చేరుకున్న తరువాత సుమామ బిన్ ఉసాల్‌ను ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టడం జరిగింది. చూడగానే హుజూర్ (స) అతనిని గుర్తుపట్టారు. ఆపై ముహమ్మద్ బిన్ ముసల్మా మరియు వారి సహచరులను “ ఇతడు ఎవరో మీకు తెలుసా?” అని అడిగారు. అందుకు వారు తెలియదని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) అతనిని గూర్చి వారికి తెలియజేశారు. ఆ తరువాత అలవాటు ప్రకారంగానే హుజూర్ (స) సుమామ పట్ల కూడ సత్ప్రవర్తనతో వ్యవహరించండి అని ఆదేశించారు. ఆ తరువాత ఇంటిలోకి వెళ్ళి ఇంట్లో సిద్ధముగా ఉన్నటు వంటి భోజనాన్ని సుమామ కోసం పంపించగలరని సూచించారు. అంతేగాకుండా సుమామను ఇతరుల ఇంటిలో ఖైది చేయుటకు బదులుగా మస్జిదే నబ్వీలోని ఒక స్థంభానికి కట్టివేయమని అనుచరులకు కూడ సూచించారు. ఇందులోని ఆంతర్యమేమనగా అతడు ముసల్మానుల నమాజ్‌లను, హుజూర్ (స)తో కొనసాగే సమావేశాలను తన కన్నులతో చూసి, మనస్సు ఆధ్యాత్మికత వైపు మరలి ఇస్లాంను స్వీకరించుటకు సిద్ధము కావాలని భావించడం. ”

మొత్తానికి అతన్ని బంధించారు. అతడు ప్రభావితం చెందకుండా బంధించకుండా, అతడు కోపానికి గురి కాకుండా, ఆలోచించే విధముగా, సున్నితముగా ఉండునట్లుగా బంధించారు. కాళ్ళు, చేతులు ఆడించే విధముగా, కదులుటకు అనుకూలంగా బంధించడం జరిగింది.

ఆ రోజులలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిరోజు ఉదయం వేళ సుమామ వద్దకు చేరుకోని సుమామ! ఇప్పుడు ఏమి ఆలోచిస్తున్నావు? అని అడిగి తెలుసుకునే వారు. అందుకు సుమామ “ ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒకవేళ మీరు నన్ను హత్యచేయాలనుకున్నచో అందుకు మీకు అధికారం గలదు. ఎందుకనగా నేను ఒక హంతకుడిని. కాని ఒకవేళ మీరు నన్ను విడిచిపెట్టినచో మీరు నన్ను కృతజ్ఞత గలవాడిగా చూసెదరు. అలా కాకుండా ఒకవేళ మీరు హత్యకు పరిహారంగా ధనంను కోరుకున్నచో నేను అట్టి పరిహారంను చెల్లించుటకు సిద్ధముగా ఉన్నాను.” అని సమాధానం ఇచ్చేవాడు. మూడు రోజుల వరకు ఇదే ప్రశ్న మరియు ఇదే సమాధానాల పరంపర కొనసాగింది. చివరికి మూడవ రోజున ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా అనుచరులకు “ సుమామ కట్లు విప్పి విడిచిపెట్టండి” ఆదేశించారు. అనుచరులు వెంటనే విడిచి పెట్టారు. సుమామ త్వరత్వరగా మస్జిద్ నుండి బయటికి వెళ్ళిపోయాడు. అనుచరులు అతడు ఇక తన ఇంటికి వెళ్ళిపోయి ఉండవచ్చునని భావించారు. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం సుమామ మనస్సు మారిపోయింది అని గ్రహించారు. అతని మనస్సుపై ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవిక శక్తి ప్రభావంను చూపింది. ఫలితము కూడ అలాగే వెలువడింది. అనగా మరల ఇలా వ్రాసారు. “ అతడు సమీపంలోని ఒక తోటలోకి వెళ్ళి, అక్కడ స్నానం చేసి, దుస్తువులను ఉతికి ఆరవేసుకోని మరల వాటిని ధరించి తిరిగి వచ్చాడు. ఆపై ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై ఇస్లాంను స్వీకరించాడు. ఆ తరువాత అతడు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు.

“ ఓ రసూలుల్లాహ్ (స)! ఒకానొక సమయంలో నాకు మీ పట్ల, మీ ధర్మం పట్ల, మీ నగరం పట్ల ప్రపంచంలో కెళ్ళ అత్యంత శత్రుత్వం ఉండేది. కాని నేడు మీ వ్యక్తిత్వం పట్ల, మీ ధర్మం పట్ల, మీ నగరం పట్ల అన్నింటికన్న ఎక్కువ అభిమానం ఏర్పడింది. ”

ఆ రోజు సాయంత్రం దినచర్యలో భాగంగా సుమామ కోసం భోజనం రాగా, అందులో నుండి కొంత భోజనాన్ని మాత్రమే భుజించి, మిగిలిన భోజనాన్ని వదిలి వేశాడు. అందుకు అనుచరులు సుమామ ఉదయం వేళ కూడ చాలా ఎక్కువ మోతాదులో భోజనం చేశాడు కాని ఇప్పుడేమైనది అని ఆశ్చర్యంను వ్యక్తపరిచారు. ” ఖైది చేయబడ్డాడు, బంధించబడ్డాడు. అయినా కూడ దీని ద్వారా అతడు భోజనం చేసినట్లు, పానియాలు త్రాగినట్లుగా నిరూపించబడుతుంది. అతనికి ఎంతో గొప్పగా సౌకర్యాలను కల్పించడం జరిగింది. మొత్తానికి అతడు తక్కువగా భుజించాడు. అంతకు ముందు ఎక్కువగా భుజించేవాడు. ఒక విధముగా చెప్పదలచినచో తిండిబోతు వలే తినేవాడు. కాని ఇప్పుడు అతడు చాలా తక్కువగా తిన్నాడు. ఈ విషయం ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరుకోగా, హుజూర్ (స) ఇలా తెలిపారు. ఉదయం వేళ వరకు సుమామ అవిశ్వాసుల పద్ధతిలో భోజనం చేసేవాడు. కాని ఇప్పుడు అతడు ఒక ముసల్మానుడిగా భోజనం చేశాడు. ” హుజూర్ (స) ఇలా వివరించారు. “ అవిశ్వాసులు ఏడుగురికి సరిపడునంతగా భుజిస్తారు. కాని ముసల్మానుడు కేవలం ఒకరికి సరిపడునంతగా భుజిస్తాడు. ” హుజూర్ (స) తెల్పిన ఈ విషయపు అర్థం ఏమిటనగా, అవిశ్వాసులు ప్రాపంచిక అభిరుచులకు అలవాటు పడి, వాటికి బానిసలై, వాటి సాధనలోనే మునిగిపోతుంటారు. కాని

ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు శరీర అవసరాల నిమిత్తం మరియు జీవించడం కోసం అవసరమైనంతయే సేకరిస్తుంటాడు. ఎందుకనగా వారికి అసలైన మాధుర్యం ధార్మిక కార్యకలాపాలలోనే లభిస్తుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక్క విషయమేమనగా, ఇక్కడ ఏడు అనే సంఖ్యను గుణాంకాల పరిదిలో చూడకూడదు. అరబి సాంప్రదాయం ప్రకారం 7 అనే సంఖ్యను అత్యధికం మరియు సంపూర్ణతను వ్యక్తపర్చడం కోసం ఉపయోగిస్తుంటారు. మొత్తానికి దీని అర్థమేమనగా, అవిశ్వాసులు ప్రాపంచిక అభిరుచులకు అలవాటు పడి, తినడానికే అధిక ప్రాధాన్యతను ఇస్తారు. కాని ఒక విశ్వాసి తనను తాను ప్రాపంచికి అభిరుచుల నుండి అదుపు చేసుకుంటూ, అవసరమున్నంత వరకు మాత్రమే అదికూడ హద్దులు మీరకుండా సేకరిస్తుంటాడు. ఎందుకనగా అతని నిజమైన అభిరుచి మరొకటై ఉన్నది. ఈ బోధనలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వాభావికతకు మరియు హుజూర్ (స) గారి వ్యక్తిగత సుగుణాలకు ఒక స్వచ్ఛమైన దర్పణం వలే ప్రకాశించుచున్నాయి.

ఇస్లాంను స్వీకరించిన తరువాత సుమామ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు. “ ఓ రసూలుల్లాహ్ (స)! నేను ఖానా కాబా ప్రదక్షణలు చేయుటకు వెళ్ళుచున్న తరుణంలో మీ అనుచరులు నన్ను ఖైది చేశారు. ఇప్పుడు నేను ఏమి చేయవలెను?. ”. అందుకు హుజూర్ (స) అతనికి ఉమ్రా చేయుటకు అనుమతినిచ్చారు. ఆపై దుఆ కూడ చేశారు. అలా సుమామ మక్కా వైపు ప్రయాణించాడు. మక్కా చేరుకున్న తరువాత సుమామ విశ్వాస ఉత్సాహంతో ” ఇప్పుడు అతని విశ్వాసపు ఉత్సాహం పూర్తిగా మరోరూపంను దాల్చింది. గతంలో శత్రుత్వం ఉండేది. ఇప్పుడు విశ్వాసం నిండిపోయింది. మక్కా చేరుకున్న తరువాత అతడు “ఖురైష్‌లకు బాహ్యాముగానే ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం ప్రారంభించాడు. ఆ దృశ్యాన్ని చూసిన ఖురైష్‌లకు కన్నుల వెంట రక్తం కారసాగింది. వారు సుమామను పట్టుకోని అక్కడే చంపివేయాలని నిశ్చయించుకున్నారు. కాని అతడు యమామకు చెందిన నాయకుడు అని, మక్కా మరియు యమామ మధ్యలో వ్యాపార సంబంధాలు ఉన్నాయని గుర్తుచేసుకోని వారి ఆలోచనలను మార్చుకున్నారు. కేవలం సుమామను దూషించి, హెచ్చరించి వదిలి వేశారు. నిజానికి సుమామ ఉత్సాహవంతమైన స్వభావం కల్గినవాడు. పైగా ఖురైష్‌లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులపై చేసిన దాష్టికాలు, దౌర్జన్యాలు అన్నియు సుమామ కన్నుల ముందు కదలాడినాయి. కావున అతడు మక్కా నుండి బయలు దేరుతున్న సమయంలో ఖురైష్‌లతో ఇలా అన్నాడు.

“ దేవుని ప్రమాణం! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేకుండా, ఇకపై మీకు యమామ నుండి ఒక ధాన్యపు గింజ కూడ రాదు. ”

తమ స్వదేశానికి చేరుకున్న తరువాత సుమామ నిజంగానే యమామ నుండి మక్కాకు చెందిన వ్యాపార బృంధాలన్నింటిని అడ్డుకున్నారు. నిజానికి మక్కాకు కావలసిన ధాన్యంలోని ఎక్కువ భాగం యమామ నుండే వస్తుంది. పైగా వాణిజ్య, వ్యాపార బృంధాల రాకపోలు నిలిచిపోవడం వలన మక్కాకు చెందిన ఖురైష్‌లు తీవ్ర సంకటంలో పడిపోయారు. ఎక్కువ రోజులు గడవక ముందే ఆందోళనకు చెందిన ఖురైష్‌లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఇలా లేఖ వ్రాసారు. మీరు ఎల్లప్పుడు సత్సంబంధాలను కొనసాగించాలని ఆదేశిస్తుంటారు. మేము మీ సోదరుల వంటివారము. ఈ కష్టాల నుండి మమ్ములను బయటికి తీయండి. ఆ సమయంలో మక్కాకు చెందిన ఖురైష్‌లు ఎంతటి ఆందోళనకు గురైనారనగా, వారు కేవలం లేఖ వ్రాయడమే కాకుండా తమ నాయకుడైన అబూ సుఫ్యాన్ బిన్ హర్బ్‌ను కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి పంపించారు. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని స్వయముగా ఆర్తనాధాలను వినిపించాడు. ” చాలా ఆవేదనను వ్యక్తపరిచాడు. “ తమ కష్టాలను తెలియపర్చుకోని కరుణించమని కోరుకున్నాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుమామకు ఆదేశాలను జారి చేశారు. అనగా మక్కా ప్రజల అవసరాలను తీర్చునట్టి ఖురైష్‌లకు ఆహార ధాన్యాల వ్యాపార బృంధాలను అడ్డుకోనకుము. అలా మరల వ్యాపార పరంపర ప్రారంభమైనది. మక్కా ప్రజలకు అహార కొరత నుండి విముక్తి లభించింది. ఈ ఘటన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అసాధారణమైన కరుణా, ధయా, క్షమా గుణాలకు నిలువుటద్దముగా నిదర్శనమిస్తుంది. అంతేగాకుండా, ప్రారంభంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల వ్యాపార బృంధాలను అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నాల ఉద్దేశం ఖురైష్‌లను ఆకలి దప్పికలకు గురి చేసి వారిని నాశనం చేయడం కాదని, కేవలం మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఖురైష్‌ల నుండి ఎలాంటి ప్రమాదం జరుగకుండా జాగ్రత పడడం కోసమే అని అర్థమవుతుంది. అంతేగాకుండా ఈ ఘటనతో తెలియునట్టి మరొక విషయమేమనగా, యుద్ధ శ్రతువుల విషయంలో సాధారణ రోజులలో వారి రాకపోకలను, వారి వ్యాపార వాణిజ్యాలను అడ్డుకోని వారిని ఆకలి దప్పికలకు గురిచేయాలని ఇస్లాం బోధించడం లేదు. ” వారి అన్న పానియాలను దూరం చేయాలని, ధాన్యగారాలను నాశనం చేయాలని బోధించడం లేదు. “ కాని యుద్ధ పరిస్థితుల దృష్ట్యా యుద్ధ సామాగ్రిని మాత్రం అనగా ఆయుధాలు, వాటికి సంబంధించిన ముడిసరుకులను శత్రువులు కొనుగోలు చేయకుండ, వారికి ఇతరులు అమ్మకుండా అడ్డుకోవచ్చునని ఆదేశిస్తుంది. ”

కాని నేడు ప్రపంచం విచిత్రమైన వ్యవహారాన్ని కొనసాగిస్తున్నది. యుద్ధ సమయంలో పేద ప్రజలకు, యుద్ధంలో పాల్గొనని ప్రజానికి కూడ ఆహార సధుపాయాలను అందకుండా అడ్డుకోవడం జరుగుతుంది. పైగా అక్కడ ఉగ్రవాదులు ఉన్నారు. తీవ్రవాదులు ఉన్నారు అందుకే అడ్డుకుంటున్నాము అని కారణాలు చూపెడుతుంటారు. ఇది ప్రపంచీకుల వ్యవహారశైలి. కాని ఇస్లాం మాత్రం అలా వ్యవహరించమని ఆదేశించడం లేదు. “ ఒకవేళ శత్రువులు ముసల్మానుల ఆహార సామాగ్రిని అడ్డుకున్నచో ” ఒకవేళ శత్రువులు ముసల్మానులకు రావలసిన నీటిని, ఆహారంను అడ్డుకున్నచో “ అప్పుడు ఖుర్‌ఆన్ కరీం యొక్క ప్రాథమిక బోధన జజాఉ సయ్యిఅతిన్ సయ్యిఅతున్ మ్మిస్‌లుహా ను అనుసరించి శత్రువుల ఆహార సామాగ్రికి కూడ అడ్డు కట్ట వేయవచ్చును. ” అప్పుడు చర్యకు ప్రతి చర్య అనబడుతుంది.

“ ముందుగా పైన ప్రస్తావించినట్లుగా సుమామ బిన్ ఉసాల్ తన ప్రాంతంలో చాలా పేరు గాంచిన వ్యక్తి. అతని ఉత్సాహభరితమైన ప్రచారం ఫలితముగా యమామకు చెందిన అనేక మంది ప్రజలు ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణానికి సమీపంలో మరియు హజ్రత్ అబూబకర్ రజి గారి ఖిలాఫత్ ప్రారంభ రోజులలో అసత్య ప్రకటన కర్త అయినా ముసైల్మా ను అనుసరించడం వలన యమామకు చెందిన అనేక మంది ప్రజలు ఇస్లాంను వీడినారు. ఆ సమయంలో కూడ సుమామ ఎంతో పటిష్ట విశ్వాసంతో ఇస్లాంపై స్థిరముగా ఉండడమే కాకుండా తనలో ఉన్నటు వంటి విశ్వాసభరితమైన ఉత్సాహం వలన అనేక మంది ప్రజలను ముసైల్మా నుండి కాపాడుతూ ఇస్లాం పతాకం క్రింద ఏకం చేశాడు. అంతేగాకా ముసైల్మా సృష్టించిన అల్లరును కూడ అణిచివేయుటకు ఎంతో కృషి చేశారు. ” (సీరత్ ఖాతమున్నబియ్యీన్(స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 663-666)

ఇది ఆ యుద్ధ ప్రస్తావన. ఈ రోజు నేను కొంత మంది జనాజ నమాజ్‌లను చదివించుతాను.

వాటిలో ఒకరిది ప్రత్యక్ష జనాజ నమాజ్. ( ఆ సమయంలో హుజూర్ గారు జనాజను తీసుకవచ్చారా? అని అడిగారు. అందుకు తీసుకవచ్చారని సమాధానం తెల్పిన తరువాత ఇలా అన్నారు)

ప్రత్యక్ష జనాజ గౌ॥ అబ్దుల్ లతీఫ్ ఖాన్ గారిది. వీరు మిడిల్ ఈస్ట్‌కు చెందిన ఒక ప్రాంతానికి అమీర్‌గా వ్యవహరిస్తున్నారు. డిసంబర్ 11వ తేదిన 85 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ ముహమ్మద్ జహూర్ ఖాన్ పట్యాల్వీ గారి కుమారుడు మరియు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారికి వైద్యంచేసిన హజ్రత్ డాక్టర్ హష్మతుల్లాహ్ ఖాన్ రజియల్లాహు అన్‌హు గారి సోదరుడి కుమారుడు. డాక్టర్ హష్మతుల్లాహ్ ఖాన్ గారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిగారి డాక్టర్. అబ్దుల్లతీఫ్ ఖాన్ గారు యు.కే జమాఅత్ యొక్క ప్రారంభ సభ్యులు. 55 సంవత్సరాల వరకు వీరికి స్థానిక మరియు కేంద్రీయ స్థాయిలో సేవలందించు భాగ్యము లభించింది. హంసులూ జమాఅత్ యొక్క ప్రప్రథమ సదర్‌గా కూడ ఉన్నారు. ఇవియే గాకుండా జాతీయ స్థాయిలో కూడ వసీయ్యత్, ప్రచార, వివాహ సంబంధాల కార్యదర్శిగా మరియు ప్రాంతీయ అమీర్ గా కూడ సేవలందించు భాగ్యము లభించినది.

మృతుడు క్రమం తప్పకుండా నమాజ్‌లను సల్పేవారు, ఉపవాస వత్రాలను పాటించేవారు. మంచి సుగుణాలు కల్గిన వ్యక్తి. సానుభూతి పరులు, కలిసి మెలసి ఉండేవారు, మంచిగా మాట్లాడేవారు, ఎంతో కృషి చేసేవారు, విధేయతను ప్రదర్శించేవారు. పుణ్యులు, స్వచ్ఛత కల్గినవారు. ఖిలాఫత్‌తో కూడ వీరికి చాలా పటిష్టమైన అనుబంధం గలదు. అభిమానంను కల్గియున్నారు. జమాఅత్ సేవ కొరకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. తమ ప్రాంతంలో నిర్మించబడే మస్జిద్‌ల కోసం విరాళములను సమకూర్చడంలో క్రీయశీలక పాత్రను పోషించేవారు. ఎంతో ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించేవారు. హంసులూ ప్రాంతంలో హైందవులతో, సిక్కులతో వీరికి మంచి సంబంధాలు ఉండేవి. జమాఅత్ కార్యక్రమాలకు వారిలో అత్యధులను తీసుకవచ్చేవారు. మృతుడు వసియ్యత్ చేశాడు. వారి జ్ఞాపకార్థం 2 కుమార్తేలు, 4 గురు కుమారులు ఉన్నారు. వారి కుమారులు కూడ జామఅత్‌కు సేవ చేయు భాగ్యంను పొందుతున్నారు. వారికి చాలా మంది మనుమలు, మనుమరాల్లు ఉన్నారు. వారిది చాలా మంచి కుటుంబం. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! వారిని కరుణించుగాకా!, వారి సంతానాన్ని మరియు వారి వారసులను ఖిలాఫత్‌తో అంకిత భావంతో ఉండునట్లు చేయుగాకా!.

రెండవ ప్రస్తావన తయ్యబ్ అహ్మద్ అమరులు గారిది. వీరి తండ్రి పేరు మంజూర్ అహ్మద్. వీరిది రాజన్ పూరు, ప్రస్తుతం రావల్ పిండిలో ఉంటున్నారు. రావల్ పిండిలో ఒక అహ్మదియ్య శత్రువు డిసంబర్ 5వ తేదిన తయ్యబ్ అహ్మద్ గారిపై గొడ్డలితో దాడి చేయడం వలన వారు అమరులైనారు. ఇన్నా లిల్లాహి వ

ఇన్నా ఇలైహి రాజీవూన్. వివరాలను చూసినట్లయితే తయ్యబ్ అహ్మద్ గారు కొన్ని రోజుల క్రితం రాజన్ పూర్ నుండి రావల్ పిండిలో ఉంటున్నటు వంటి తన సోదరుడికి సహాయం చేయుటకు వచ్చారు. అమరుడు తన సోదరుడి దుకాణంలో కూర్చున్నాడు. అంతలో ఒక వ్యక్తి వచ్చి అమరుడితో వాదించడం ప్రారంభించాడు. అమరుడు ఆ వ్యక్తితో మీరు నాతో ఎందుకు వాదిస్తున్నారు?. నేను ఇక్కడికి కేవలం ఒక అతిథుడిగా వచ్చాను అని అడిగారు. అయినా కూడ అతడు పట్టించుకోలేదు. తలపై, మెడపై, వీపుపై గొడ్డలితో దాడి చేశాడు. ఫలితముగా తయ్యబ్ అహ్మద్ గారు అక్కడికక్కడే మృతి చెందారు. కొంచం దూరంలో ఉన్నటు వంటి తాహిర్ అహ్మద్ ఖమర్ గారు తన సోదరుడిని కాపాడుకోవడం కోసం అక్కడికి చేరుకోగా, ఆ అగంతకుడు వారిపై కూడ దాడి చేయుటకు గొడ్డలితో ముందుకు వచ్చాడు. మొత్తానికి ఆ అగంతుడి నుండి ఖమర్ గారు చాలా కష్టముగా తన ప్రాణాలను కాపాడుకున్నారు. ఆ ఘటన సమయంలో హంతకుడు జమాఅత్‌కు వ్యతిరేకముగా నినాదాలు కూడ చేశాడు. అంతేగాకా " ఖాదీయానీయులారా! ఈ ప్రాంతాన్ని విడిచి పెట్టి వెళ్ళమని మేము మీకు ఎన్నోసార్లు చెప్పాము. " అని కూడ అరిచాడు. మొత్తానికి హంతకుడు దాడి చేసిన తరువాత అక్కడి నుండి పారిపోయాడు. తరువాత పోలీసులు హంతకుడిని అరెస్ట్ చేశారు. కేసు ఎక్కడి వరకు చేరుకుంటుందో చూడాలి.

అమరుని సోదరుడు తాహిర్ అహ్మద్ గారు మరియు వారి కుటుంబానికి చెందిన ఇతర సభ్యులు కూడ వ్యాపారం వలన రావల్ పిండిలోనే ఉండిపోయారు. గత సంవత్సరం నుండి వ్యతిరేక పరిస్థితులు, హెచ్చరికల వలన వారి కుటుంబ సభ్యులు నాలుగు సార్లు తమ వ్యాపార స్థలాలను మార్చుకున్నారు. 3 నెలల క్రితం వారి ఇంటిని కూడ ఖాళి చెయించడం జరిగింది. అనేక సార్లు వ్యతిరేకుల వలన రాళ్ళను మరియు వ్యాపారంలో నష్టాన్ని ఎదుర్కొవలసి వచ్చింది. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వారికి వ్యతిరేకముగా పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టేవారు. ఫలితముగా వారిని స్టేషన్‌కు పిలిపించేవారు. ఆ క్లిష్ట పరిస్థులన్నింటిని వారు ఎంతో సహనంతో ఎదుర్కొన్నారు.

అహ్మదియత్ తన ముత్తాత, ఖాడియన్‌కు చెందిన ఉమర్ దీన్ సాహిబ్ ద్వారా అమరవీరుడి కుటుంబంలోకి ప్రవేశించింది. అమరవీరుడి తాత అహ్మద్ దీన్ సాహిబ్, మినారత్-ఉల్-మసీహ్ నిర్మాణంలో సహకరించే గౌరవాన్ని పొందారు. అతను ఫుర్కాన్ బెటాలియన్‌లో కూడా పనిచేశాడు. పాకిస్తాన్ స్థాపించబడినప్పుడు, వలస సమయంలో అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఉస్సాని రజియల్లాహు తాలా అన్‌హు పరివారంలో భాగంగా ఉన్నారు. పాకిస్తాన్ కు వెళ్ళిన తరువాత, అతను రహీం యార్ ఖాన్ జిల్లాలోని కంధారా సింగ్ పట్టణంలో జమాత్ స్థాపనకు సహాయం చేసాడు మరియు దాని అధ్యక్షుడిగా పనిచేసే గౌరవాన్ని కూడా పొందాడు మరియు అక్కడ అహ్మదీయ మసీదు, బైత్-ఉల్-జిక్ర్ నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు.

అనారోగ్యం కారణంగా, అమరవీరుడు విద్యను పొందలేకపోయాడు, అయితే, అతనికి చదవడం మరియు రాయడం ఎలాగో తెలుసు. అతను సాధారణ స్వభావానికి చెందినవాడు మరియు వ్యవసాయం మరియు శ్రమ వృత్తితో బాగా పరిచయం ఉన్నవాడు. అమరవీరుడు రోజువారీ ఐదు ప్రార్థనలతో పాటు తహజ్జుద్ క్రమం తప్పకుండా చేస్తూ ఉండేవాడు మరియు ఇంట్లో ప్రతి ఒక్కరూ ప్రార్థనలు చేయాలని సలహా ఇచ్చేవాడు. అతనికి ఖిలాఫత్ పట్ల ప్రగాఢ ప్రేమ ఉంది మరియు అతను తన తల్లిదండ్రులకు చాలా సేవ చేశాడు. తన బంధువుల పట్ల అతని దయ ప్రముఖమైనది. అతను శుక్రవారం ప్రార్థన చేయడంలో ప్రత్యేకత కలిగి ఉండేవాడు. అతను వీలైనంత త్వరగా మసీదుకు చేరుకునేవాడు. అమరవీరుడి తండ్రి మంజూర్ అహ్మద్ సాహిబ్, అమరవీరుడు చిన్నతనంలో, ఇషా ప్రార్థన చేయకుండానే నిద్రపోయేవాడని చెప్పారు. ఒక కలలో, అమరవీరుడు తనను ఎవరో చాలా శక్తితో నిద్రలేపడం చూసి, తాను ఎందుకు ప్రార్థన చేయలేదని అడిగాడు. అప్పటి నుండి, అమరవీరుడు ఎప్పుడూ ప్రార్థనను కోల్పోలేదని అతను చెప్పాడు. వాస్తవానికి, అతను తహజ్జుద్ ప్రార్థనను కూడా క్రమం తప్పకుండా చేసేవాడు. అతని భార్య గజాలా సాహిబా ఇలా అంటుంది, "ఐదు లేదా ఆరు సంవత్సరాల క్రితం మేము వివాహం చేసుకున్నాము మరియు అతను ఎల్లప్పుడూ నన్ను క్రమం తప్పకుండా ప్రార్థనలు చేయమని ఆదేశించేవాడు."

జిల్లా మిషనరీ మహమూద్ అహ్మద్ రింద్ సాహిబ్ ఇలా తెలిపాడు. "అమరవీరుడిని నేను మొదటిసారి కలిసినప్పుడు, జమాత్ తనకు అవసరమైన ఏ సేవకైనా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని మరియు అతనికి ఎప్పుడైనా అవసరమైతే, నేను ఖచ్చితంగా అతనికి చెప్పాలని చెప్పాడు. అమరవీరుడికి జీవిత భక్తుల పట్ల చాలా ప్రేమ ఉండేది. అతను సరళంగా మరియు తక్కువ మాటలతో మాట్లాడే వ్యక్తి. అతను మసీదుకు వచ్చినప్పుడల్లా, తన సున్నత్ ప్రార్థనలు చేసిన తర్వాత, అతను అల్లాహ్ స్మరణలో నిమగ్నమై ఉండేవాడు." మృతునికి తండ్రి, తల్లి మక్సూదా బీబీ సాహిబా, భార్య గజాలా సాహిబా మరియు ఇద్దరు సోదరులు ఉన్నారు. ఆయన సోదరులలో ఒకరు వక్ఫ్-ఎ-జాదిద్ కింద ముఅల్లిమ్. మృతునికి పిల్లలు లేరు. ఆయనకు ఇద్దరు సోదరీమణులు కూడా ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరణించిన అమరవీరుడి స్థానాన్ని పెంచుగాకా! మరియు ఆయన కుటుంబ సభ్యులందరికి సహనాన్ని ప్రసాదించుగాకా!.

తదుపరి అంత్యక్రియల ప్రార్థన పాలస్తీనాలోని గాజాకు చెందిన ముహన్నద్ ముఅయ్యద్ అబూ అవ్వాద్ గారిది. 20 సంవత్సరాల వయసులో డ్రోన్ దాడిలో ఆయన అమరవీరుడయ్యాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

కబాబీర్ అమీర్ షరీఫ్ ఓదేహ్ సాహిబ్ ఇలా వ్రాసారు: ముహన్నద్ ముయ్యాద్ అబూ అవ్వాద్ 20 ఏళ్ల యువకుడు. సిగ్గుపడే, నిశ్శబ్ద యువకుడు అని, యుద్ధ పరిస్థితులు ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ సంతోషంగా మరియు సానుకూలంగా ఉండేవాడు. అతను తన తల్లిదండ్రులతో గాజా దక్షిణాన ఖాన్ యూనిస్ సమీపంలోని హ్యూమానిటీ ఫస్ట్ క్యాంప్‌లో ఉన్నాడు, అక్కడ వారు ఒక డేరాలో నివసించారు. అతను హ్యూమానిటీ ఫస్ట్‌తో కూడా పనిచేశాడు మరియు ఇతరులకు సేవ చేశాడు. అతను శిబిరంలో నివసించడమే కాకుండా, హ్యూమానిటీ ఫస్ట్ వారికి మంచి స్వచ్ఛంద సేవకుడని చెబుతున్నారు.

అహ్మదీయత్ తన తండ్రి ము'అయ్యద్ సాహిబ్ ద్వారా తన కుటుంబానికి పరిచయం అయ్యింది. ఆయన 2009 లేదా 2010లో తన కుటుంబంతో పాటు అహ్మదీయత్‌ను అంగీకరించాడు. నేను చెప్పినట్లుగా, దివంగత ముహన్నాద్ హ్యూమానిటీ ఫస్ట్ బృందంలో స్వచ్ఛంద సేవకుడిగా సేవ చేసే అవకాశం పొందాడు మరియు చాలా చురుకైన సభ్యుడు. ముహన్నాద్ తన కుటుంబం యొక్క ఇబ్బందులు మరియు అవసరాలను తెలుసుకుని వాటిని తగ్గించడానికి ప్రయత్నించేవాడు. ఆ ప్రాంతంలో ఆహారం లేదు, అందుకే ఆహారం ముక్క దొరకడం కూడా ఒక వరం లాంటిది. ఈ రోజుల్లో అక్కడి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం వారికి ఆహారం చేరకుండా ఆంక్షలు విధించింది. పంపబడే సహాయ ట్రక్కులను నిలిపివేశారు. ముహన్నాద్ తన బలిదానానికి కొన్ని రోజుల ముందు, ఆహారం కోసం వెతకడానికి గాజా దక్షిణంలోని రఫాకు వెళ్లాడు. సహాయం తీసుకువెళ్లే వాహనాలు ఈ ప్రాంతం గుండా వెళతాయి, కానీ వారిపై తరచుగా దాడి జరుగుతుంది, ప్రతిదీ నాశనం చేస్తారు లేదా వాటిని దోచుకుంటారు. అందువల్ల, కొంతమంది యువకులు శిథిలాలలో ఆహారం దొరుకుతుందనే ఆశతో ఆ ప్రాంతానికి వెళతారు. కొన్నిసార్లు, మట్టితో కలిపిన పిండి దొరుకుతుంది. వారు వెదికినా అది మట్టితో కలిసి ఉంటుంది, అయినప్పటికీ ఇది కూడా వారికి అసాధారణమైన వరం. ఒకసారి, ముహన్నాద్ అక్కడికి వెళ్ళినప్పుడు, తన కుటుంబానికి మరియు పొరుగు వారికి కొంత పిండి దొరికే అదృష్టం కలిగింది. దానిని ఇంటికి తిరిగి తెచ్చాడు. ఇది చాలా మంది ప్రాణాలతో ఉండటానికి సహాయపడుతుందని అతని తల్లి సంతోష పడింది అయితే, అతని తండ్రి అతన్ని తిట్టాడు, అక్కడి నుండి తిరిగి రావడం ఒక అద్భుతం కంటే తక్కువ కాదు కాబట్టి అక్కడికి తిరిగి వెళ్లవద్దని చెప్పాడు. అతను చిన్నవాడు మరియు అతనికి మంచి భవిష్యత్తు ఉన్నది. కాబట్టి అతను తన ప్రాణాలను పణంగా పెట్టి కొన్ని కిలోగ్రాముల పిండి కోసం అక్కడికి వెళ్లడం తెలివైన పని కాదు. ఏదేమైనా, అతను డిసెంబర్ 3న తన ఇద్దరు స్నేహితులతో కలిసి ఆహారం కోసం అక్కడికి తిరిగి వెళ్ళాడు. అక్కడ ఉన్నప్పుడు, వారు ఒక తోటి పాలస్తీనియన్ మృతదేహాన్ని చూశారు. ఆ ప్రాంతంలో కొన్ని కుక్కలు తిరుగుతూ, ఆ మృతదేహాన్ని లాగ సాగాయి. ఇది వారిని చాలా బాధపెట్టింది మరియు వారు అక్కడ ఉండటం యొక్క అసలు ఉద్దేశ్యాన్ని మరచిపోయి, శవాన్ని మోసుకెళ్లి, దానిని సురక్షితంగా ఖననం చేయడానికి అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. ఈ సమయంలో, వారు గాయపడిన ఒక మహిళ మరియు ఆమె కుమార్తె సహాయం కోసం అరుస్తున్న కేకలు విన్నారు. శవాన్ని అంబులెన్స్‌లోకి తీసుకెళ్లిన తర్వాత, ముగ్గురు స్నేహితులు స్ట్రెచర్ తీసుకొని గాయపడిన తల్లి మరియు కుమార్తెను తీసుకురావడానికి తిరిగి వచ్చారు. వారు గాయపడిన వారిలో ఒకరిని స్ట్రెచర్‌పై తీసుకువెళుతుండగా, ఇజ్రాయెల్ విమానం అకస్మాత్తుగా వారిపై క్షిపణిని పడవేసింది. ముహన్నాద్, అతని స్నేహితులలో ఒకరు మరియు గాయపడిన ఇద్దరు మహిళలు అక్కడికక్కడే అమరులయ్యారు, మూడవ స్నేహితుడు ప్రాణాలతో బయటపడి ఈ మొత్తం సంఘటనను వివరించాడు. దురదృష్టవశాత్తు, ముహన్నాద్ మరియు అతని స్నేహితుల మృతదేహాన్ని వెలికితీయడానికి వెళ్ళిన వారు కూడా అక్కడికక్కడే మరణించారని ఆయన చెప్పారు. చివరికి, అతని మృతదేహాన్ని ఒక రోజు క్రితం ఒక ఆసుపత్రి నుండి స్వాధీనం చేసుకున్నారు.

అమరవీరుడి తండ్రి ముయ్యాద్ సాహిబ్ జమాత్‌లో నిజాయితీపరుడు మరియు వినయపూర్వకమైన సభ్యుడు. అతను ఎల్లప్పుడూ జమాత్‌కు సేవ చేయడానికి అవకాశాల కోసం చూస్తాడు. హ్యూమానిటీ ఫస్ట్ క్యాంప్‌లో, ప్రార్థన చేయడానికి కేటాయించిన ప్రాంతాన్ని శుభ్రం చేయడానికి ఇతరులకు అవకాశం ఇవ్వకుండా అతను దానిని స్వయంగా శుభ్రం చేసేవాడు. అతను ఎల్లప్పుడూ నిజాయితీ మరియు విశ్వసనీయతతో పనిచేస్తాడు.

అహ్మదీయత్‌ను అంగీకరించిన తర్వాత, వారి తండ్రి కూడా చాలా

ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. అతను చాలా ధైర్యవంతుడు కాబట్టి, అతను వివిధ మసీదులకు వెళ్లి, మెస్సీయ వచ్చాడని బిగ్గరగా ప్రకటించేవాడు. దీని కారణంగా, అతన్ని తరచుగా కొట్టేవారు. వాస్తవానికి, వాగ్దానం చేయబడిన మెస్సీయలను అంగీకరించడం వల్ల, స్థానిక ప్రభుత్వం అతనిపై మతభ్రష్టత్వం ఆరోపించి, అనేక వారాల పాటు జైలులో ఉంచింది. అయితే, ఈ ఇబ్బందులన్నింటినీ ఎదుర్కొన్నప్పటికీ, అతను దృఢంగా ఉన్నాడు మరియు అతని విశ్వాసం ఎప్పుడూ కదలలేదు.

కస్టడీలో ఉన్నప్పుడు, ఒక పరిశోధకుడు అతని చెవిపై కొట్టాడు. ఫలితముగా ఆ చెవి పని చేయడం లేదు. మొత్తానికి అమరవీరుడి తండ్రి కూడా గొప్ప త్యాగాలు చేసాడు మరియు ఈ కుటుంబం జమాత్ కొరకు మరియు వారి విశ్వాసం కొరకు గొప్ప త్యాగాలు చేసింది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ భవిష్యత్తులో ప్రతి చెడు నుండి వారిని రక్షించుగాకా!. మరియు అమరవీరుడి స్థానాన్ని ఉన్నతీకరించుగాకా!.

తదుపరి అంత్యక్రియలు ఖాదియన్‌కు చెందిన దర్విష్ అయిన మౌల్వీ ముహమ్మద్ అయ్యూబ్ బట్ సాహిబ్ గారిది. ఆయన ఇటీవల 100 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అయ్యూబ్ భట్ గారు స్వయముగా ఇలా వ్రాసుకున్నారు. కాశ్మీర్‌లోని మీర్పూర్‌లో నివసించిన తన తల్లి, గౌరవనీయ కరీం బీబీ సాహిబా ద్వారా అహ్మదీయత్ తన కుటుంబంలోకి పరిచయం అయ్యింది. ఆమె సోదరులలో ఒకరైన సయ్యద్ అర్షద్ అలీ ఖాదియన్‌లో చదువుకున్నాడు మరియు అతని బోధన ద్వారా అతని తల్లి అహ్మదీయత్‌ను అంగీకరించింది. తరువాత, అతని తండ్రి కూడా అహ్మదీయత్‌ను అంగీకరించాడు. దర్విష్ రికార్డుల ప్రకారం, తన యవ్వనంలో, దివంగత అయ్యూబ్ బట్ సాహిబ్ ఒక కలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం గుర్రంపై స్వారీ చేస్తున్నట్లు చూశాడు. అతని తల్లి ఈ కలను అల్లాహ్ తనకు విశ్వాసానికి సేవ చేసే అవకాశాన్ని ప్రసాదిస్తాడని అర్థం చేసుకున్నది. 1939లో, మౌల్వీ సాహిబ్ తన జీవితాన్ని ఇస్లాం అహ్మదీయత్ సేవకు అంకితం చేశాడు మరియు నిర్వాహకులు అతన్ని ఇరాన్‌కు వెళ్లమని ఆదేశించింది. అతను అక్కడ ఐదు సంవత్సరాలు పనిచేశాడు, ఆ తర్వాత అతను ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్‌కు వెళ్లమని ఆదేశించబడ్డాడు. కాబూల్‌కు వెళ్లే మార్గంలో, జమాత్ అహ్మదీయ క్వెట్టాకు చెందిన అమీర్ సాహిబ్ తనను ఖాదియన్‌కు పిలిపించినట్లు చెప్పినప్పుడు అతను క్వెట్టాలో ఉన్నాడు. ఇది భారతదేశం మరియు పాకిస్తాన్ విభజన సమయంలో జరిగింది. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి వలస వచ్చి లాహోర్‌లో ఉన్నారు. మౌల్వి సాహిబ్ లాహోర్ చేరుకున్నప్పుడు, ఖాదియన్‌కు చివరి ట్రక్కు ఒకటి వెళుతుందని, బహుశా మరొక ట్రక్కు వెళ్లకపోవచ్చునని, కాబట్టి అతను ఖాదియన్‌కు వెళ్లాలని అతనికి చెప్పబడింది. ఖాదియన్‌కు చేరుకున్న తర్వాత, మౌల్వి సాహిబ్‌కు వివిధ ప్రదేశాలలో భద్రతా విధులు నిర్వర్తించే అవకాశం లభించింది. మరల హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సూచనల ప్రకారం, సందేశ ప్రచారం కోసం భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు ఉపాధ్యాయులను పంపారు మరియు ఆయన కూడా వారిలో ఉన్నారు. ఆయనను యూపిలోని ఝాన్సీ జిల్లాకు పంపారు, అక్కడ ఆయన సందేశాన్ని అద్భుతమైన రీతిలో ప్రచారం చేశారు. ఆయనకు హిందువులతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. ఒకసారి, ఒక హిందూ గురువు అనారోగ్యానికి గురయ్యాడని, ఆయన అనుచరులు మౌల్వి సాహిబ్‌ను తమకు కొంత మందు ఇవ్వమని అడిగారని ఆయన రాశారు. ఆయన వారిని ఉదయం తిరిగి రమ్మని చెప్పారు. తాను ప్రార్థన చేశానని, రాత్రి సమయంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజిను కలలో చూశానని, ఆయన తన మందుల పెట్టెను తెరిచి, ఇలాంటి మందు ఇవ్వమని చెప్పారని ఆయన చెప్పారు. దివంగత మౌల్వి సాహిబ్ ఉదయం నిద్రలేచినప్పుడు, చేతిలో ఆ సీసా పట్టుకుని ఉన్నానని చెప్పారు. ఆయన హిందువు గురువుకు మూడు డోసులు ఇచ్చారు, ఆయన కోలుకున్నారు.

ఆయనకు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో సేవ చేసే అవకాశం కూడా లభించింది మరియు సేవా రంగంలో సేవ చేస్తూనే హోమియోపతిలో డిగ్రీని పొందారు. ఆయన ద్వారా అనేక స్వచ్ఛమైన ఆత్మలు అహ్మదీయత్‌ను స్వీకరించే అవకాశాన్ని పొందాయి. ఆయన కుమారులలో ఒకరు డాక్టర్ మహమూద్ అహ్మద్ బట్ సాహిబ్, మరియు ఆయన భార్య (అంటే, మృతుని కోడలు) డాక్టర్ మంజు బట్‌బీ వారిద్దరూ వక్ఫ్-ఎ-జిందగీ మరియు ఘనాలో చాలా కాలం పాటు సేవలందించారు మరియు ప్రస్తుతం ఖాదదియన్‌లోని నూర్ హాస్పిటల్‌లో సేవలందిస్తున్నారు. ఆయనకు మరో కుమారుడు కూడా ఉన్నాడు, అతను డాక్టర్ మరియు అమెరికాలో నివసిస్తున్నాడు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతుని స్థాయిని పెంచుగాకా! మరియు అతని సంతానానికి అతని మంచి పనులను కొనసాగించడానికి వీలు కల్పించుగాకా!.

తదుపరి ప్రస్తావన డాక్టర్ మసూద్ అహ్మద్ మాలిక్ సాహిబ్ గారిది. అతను గతంలో అమెరికా జమాత్‌కు నాయిబ్ అమీర్‌గా పనిచేశాడు. ఆయన ఇటీవల 86 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ఆయన ఒక మూసీ. ఆయన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ అల్-హజ్ మౌల్వి ముహమ్మద్ అబ్దుల్లా సాహిబ్ రజి గారి మునిమనవడు, మరియు మాలిక్ అబ్దుల్ రెహమాన్ సాహిబ్ గారి మనవడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ఆయన ఒక మూసీ, మరియు 2000లో హజ్ చేసే అవకాశం కూడా ఆయనకు లభించింది. పాకిస్తాన్‌లో విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆయన అమెరికాకు వెళ్లి నెబ్రాస్కా విశ్వవిద్యాలయం నుండి జంతు పోషణలో పిహెచ్‌డి పొందారు మరియు ఆ తర్వాత వివిధ ప్రదేశాలలో పనిచేశారు. మతుడికి 2013 నుండి మరణించే వరకు అమెరికా యొక్క నాయబ్ అమీర్‌గా జమాత్‌కు సేవ చేసే అవకాశం లభించింది మరియు 1988 నుండి 2013 వరకు, అతను అమెరికా జమాత్‌కు ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశాడు. దీనితో పాటు, అతను వివిధ జమాత్‌లలో స్థానిక అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు మరియు వాషింగ్టన్‌లో స్థానిక అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మ గారి పుస్తకం రివిలేషన్, రేషనాలిటీ, నాలెడ్జ్ అండ్ ట్రూత్ కోసం వివిధ శాస్త్రీయ పత్రికలు మరియు మ్యాగజైన్‌ల నుండి సూచనలను కనుగొనడంలో సహాయపడే అవకాశం కూడా అతనికి లభించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబేహ్ రహ్మ గారు కూడా ఈ పనిని వారికి అప్పగించారు మరియు ఈ ప్రాజెక్ట్ కొన్ని సంవత్సరాలు కొనసాగింది.

అమెరికాకు చెందిన అమీర్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "డాక్టర్ సాహిబ్ అమెరికా జమాత్ కు చాలా దశాబ్దాలుగా ఎంతో నిజాయితీ మరియు భక్తితో సేవ చేశాడు. ఆయన ఎల్లప్పుడూ ఖిలాఫత్‌కు విధేయుడిగా ఉండేవాడు మరియు వర్తమాన ఖలీఫా సూచనలను ఎల్లప్పుడూ నెరవేర్చేవాడు. ఆయనకు నిజాం-ఎ-జమాత్ జమాత్ యొక్క పరిపాలనా వ్యవస్థ గురించి చాలా జ్ఞానం ఉంది మరియు దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాడు. ఆయన నిజాం-ఎ-జమాత్ కు కట్టుబడి ఉండడాన్ని మేము ఎల్లప్పుడూ చూస్తుండేవారము. "

ఆయన భార్య ఫరీదా సాహిబా ఇలా చెబుతోంది, "మాలిక్ సాహిబ్ జమాత్ కు సేవ చేయడానికి వీలైనంత ఎక్కువ సమయం వెచ్చించేవాడు. వారంలో నాలుగు రోజులు తన ఉద్యోగంలో 10 గంటలు పనిచేసేవాడు, తద్వారా అతను శుక్రవారం, శనివారం మరియు ఆదివారం మొత్తం జనరల్ సెక్రటరీ కార్యాలయంలో పని చేయగలిగాడు. తన పనిలో 10 గంటల షిఫ్ట్ పూర్తి చేసిన తర్వాత కూడా, అతను కొన్నిసార్లు నేరుగా మసీదుకు వెళ్లి రాత్రి పొద్దుపోయే వరకు పనిలో నిమగ్నమై ఉండేవాడు. సమయాన్ని ఆదా చేయడానికి మరియు దానిని జమాత్ పనిలో ఉపయోగించుకోవడానికి, అతను తన అల్పాహారాన్ని కూడా తనతో తీసుకెళ్లి కారులో దారిలో తినేవాడు."

జమాత్ వనరులను కాపాడుకోవడంలో మరియు వాటిని ఖర్చు చేస్తున్నప్పుడు ఆయన చాలా జాగ్రత్తలు తీసుకునేవారు. వాస్తవానికి, ఆయన ఒకసారి తోటి జమాత్ కార్యకర్తతో మాట్లాడుతూ, వనరులు ఇప్పుడు పెరిగినప్పటికీ, ప్రజలు వాటిని అనగా ఈ వనరులను కాపాడుకోవడంలో నిజమైన బాధతో ఖర్చు చేయరని మరియు కొన్నిసార్లు అనవసరంగా ఖర్చు చేస్తారని అన్నారు. జమాత్ వనరులను తగిన శ్రద్ధతో మరియు అవసరం మేరకు ఖర్చు చేయకపోవడం పట్ల సీనియర్ సభ్యులు తరచుగా చాలా బాధను అనుభవిస్తారు. పదవిదారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

మృతుడి కుమార్తె ఇలా చెబుతోంది, "అతను జమాత్‌కు సేవ చేయడంలో నిమగ్నమై ఉండటం మేము ఎల్లప్పుడూ చూశాము. అతని ఇంట్లో అతని టేబుల్ ముందు ఒక పెద్ద బోర్డును ప్రదర్శించారు: 'ఈ రోజు నేను నా జమాత్ సేవలో ఏమి చేసాను?' అతను నిజంగా ప్రతిరోజూ జమాత్ సేవలో గడిపాడు."

"బైతుర్ రెహమాన్ మసీదు నిర్మాణం తర్వాత, ఆయన ప్రతిరోజూ తన పని తర్వాత మసీదుకు వెళ్లి, అర్ధరాత్రి వరకు అక్కడే ఉండి జమాత్ పనిలో నిమగ్నమయ్యే వారు. ముఖ్యంగా మజ్లిస్-ఎ-షురా రోజుల్లో, ఆయన బాధ్యతలు గణనీయంగా పెరిగేవి. మరియు ఆయన చాలా వారాలు జమాత్ పని చేస్తూ గడిపేవారు." అని మృతుడి సోదరుడు ముబారక్ సాహెబ్ గారు తెలిపారు.

ఆయనను తెలిసిన వారు రాశారు – ఆయన గురించి చాలా మంది రాశారు – ఆయన మనస్సు లోతుల్లోకి చూస్తే, ఆయనకు జమాత్ వ్యవస్థ పట్ల అత్యంత గౌరవం మరియు మర్యాద ఉండేదని మరియు ఆయన తన పిల్లలలో కూడా ఈ ప్రేమను నింపేవారని. ఆయన ధర్మమార్గానికి కట్టుబడి ఉండేవారు మరియు తన పిల్లలు కూడా అలాగే కట్టుబడి ఉండాలని ప్రోత్సహించేవారు. ఆయనలో ఒక ముఖ్యమైన లక్షణం ఏమిటంటే, ఆయన తన బంధువులందరికీ, దూరపు బంధువులైనా లేదా దగ్గరి బంధువులైనా, ఆదరణ చూపేవాడు. ఆయన ఎల్లప్పుడూ అవసరంలో ఉన్నవారికి సహాయం చేసేవాడు మరియు అనారోగ్యంతో ఉన్నవారిని మొదట సందర్శించేవాడు. ఆయన చాలా వినయపూర్వకమైనవాడు, ఆతిథ్యమిచ్చేవాడు మరియు నిజాయితీ మరియు విధేయతకు ఉదాహరణగా నిలిచే మేధావి. ఆయన ప్రతిదాన్ని జాగ్రత్తగా చేసేవాడు మరియు సూక్ష్మమైన వివరాలలోకి

వెళ్లేవాడు. ఆయన తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించేవాడు. మసీదులో వీలైనంత ఎక్కువ సమయం గడపడానికి ఆయన తన శాయశక్తులా ప్రయత్నించారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనకు క్షమాపణ మరియు కరుణను ప్రసాదించి, ఆయన స్థాయిని ఉన్నతీకరించుగాకా!. ఆయన పిల్లలు మరియు సంతానం ఆయన సద్గుణాలను కొనసాగించడానికి అల్లాహ్ వీలు కల్పించుగాకా!.

తదుపరి ప్రస్తావన గౌరవనీయులైన షబీర్ అహ్మద్ లోధి సాహిబ్ గురించి, ఆయన దివంగత మియాన్ ముహమ్మద్ షఫీ సాహిబ్ కుమారుడు మరియు మా మిషనరీ ఫరూఖ్ షబీర్ లోధి తండ్రి. ఆయన ఇటీవల 62 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

అహ్మదీయత్ తన తండ్రి తరపు తాత, లోధి నంగల్ కు చెందిన మియాన్ షిహాబ్-ఉద్-దిన్ సాహిబ్ ద్వారా తన కుటుంబంలోకి ప్రవేశించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి ఖిలాఫత్ ప్రారంభంలో బైఅత్ చేసి జమాత్‌లో చేరే అవకాశం ఆయనకు లభించింది. మరణించిన వ్యక్తి ఒక మూసీ. ఆయన పెద్ద కుమారుడు ఫరూఖ్ షబీర్ లోధి లైబీరియాలో మిషనరీగా ఉన్నారు మరియు చాలా సంవత్సరాలుగా అక్కడ సేవ చేస్తున్నారు. తన విధుల కారణంగా, అతను తన తండ్రి అంత్యక్రియలకు హాజరు కాలేకపోయాడు.

మిషనరీ అయిన ఫరూఖ్ షబీర్ లోధీ సాహిబ్ తన తండ్రి గురించి ఇలా వ్రాశాడు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, అతను తహజ్జుద్ ప్రార్థనలు మరియు ఐదు రోజువారీ ప్రార్థనలు చేయడంలో క్రమం తప్పకుండా ఉండేవాడు. అతను చేయగలిగే వరకు, అతను సామూహికంగా ప్రార్థనలు చేసేవాడు. అతను ఎల్లప్పుడూ అన్ని ప్రాపంచిక కార్యకలాపాల కంటే వారి విశ్వాసానికి ప్రాధాన్యత ఇచ్చేవాడు. అతను పవిత్ర ఖురాన్‌ను పఠించేవాడు మరియు జమాత్ సాహిత్యాన్ని అధ్యయనం చేసేవాడు. అతను ఖిలాఫత్ పట్ల అత్యంత ప్రేమను కలిగి ఉండేవాడు మరియు ఎల్లప్పుడూ ఖలీఫా ప్రసంగాలను వినేవాడు. అతను ఎల్లప్పుడూ వివిధ కార్యక్రమాలలో పాల్గొనేవాడు మరియు తన ఆరోగ్యం అనుమతించే వరకు స్వచ్ఛంద ఉపవాసాలు చేసేవాడు. అతను ఎల్లప్పుడూ జమాత్‌కు సేవ చేయడానికి సిద్ధంగా ఉండేవాడు. అతను జీవిత భక్తుల పట్ల ప్రత్యేక అభిమానాన్ని కలిగి ఉండేవాడు మరియు పదవి దారులను గౌరవించేవాడు. అతను జమాత్ వ్యవస్థ పట్ల గొప్ప ఉత్సాహాన్ని కలిగి ఉండేవాడు మరియు ప్రేమపూర్వక రీతిలో మార్గదర్శకత్వాన్ని అందించేవాడు. అతను ఇతరుల తప్పులను పట్టించుకోడు, పరీక్షలను ఓపికతో సహించేవాడు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై పూర్తి నమ్మకం కలిగి ఉండేవాడు. ఏవైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు, అతను అల్లాహ్ ముందు ఉత్సాహంతో లొంగి పోయేవాడు మరియు ఇతరులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు, వారికి సహాయం చేయడానికి ప్రయత్నించేవాడు. అతను ఎప్పుడూ కోపరహితముగా ఉండేవాడు మరియు ఎల్లప్పుడూ ఏదైనా విజయాన్ని అల్లాహ్ ఆశీర్వాదంగా అభివర్ణించాడు. అతను న్యాయవంతుడు, ఎల్లప్పుడూ అద్భుతమైన సలహాలు ఇచ్చేవాడు, ఆతిథ్యమిచ్చేవాడు మరియు ప్రజలకు ఆర్థికంగా ఉదారంగా సహాయం చేసేవాడు. అతను తన తోటి కార్మికులతో దయతో వ్యవహరించేవాడు." మరియు ఇది కొడుకు అభిప్రాయం మాత్రమే కాదు, చాలా మంది ఇతరులు కూడా దీనిని నాకు రాశారు. అతను భక్తిగల మరియు నిజాయితీగల వ్యక్తి.

మన మసీదుల నుండి కలిమాను తొలగించే ప్రచారం ప్రారంభమైనప్పుడు, గుజ్రాన్‌వాలాలోని మన మసీదు నుండి కలిమా తొలగించబడింది. మసీదు నుండి దానిని తొలగించిన ప్రతిసారీ, షిహాబ్ సాహిబ్ వెంటనే వెళ్లి దానిని మళ్ళీ వ్రాసేవాడని అతను రాశాడు. అతను చాలా ధైర్యంగా పనిచేశాడు. అతను ఇంకా ఇలా వ్రాశాడు: "అతనిలోని ఒక ముఖ్యమైన లక్షణం ఏమిటంటే, ఎవరైనా అతన్ని బాధపెట్టినప్పటికీ, అతను వారికి ఎప్పుడూ సమాధానం ఇవ్వడు. బదులుగా, అతను ఎల్లప్పుడూ సహనం మరియు దృఢ సంకల్పం చూపిస్తాడు, తన వ్యవహారాలను సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు మాత్రమే నమ్ముతాడు. అతను తన ప్రార్థనల ద్వారా తన సమస్యలను పరిష్కరించుకునేవాడు."

అతను బోధించే పాఠశాలలో, అతని సహచరులు అతన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. వాస్తవానికి, ఒక విద్యార్థినితో అతనిని కాల్చి చంపితే అతనికి బహుమతి లభిస్తుందని చెప్పబడింది. అయినప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎల్లప్పుడూ అతన్ని రక్షించాడు మరియు అతను చాలా ధైర్యంతో పని చేస్తూనే ఉన్నాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన క్షమాపణ మరియు దయను ప్రసాదించి, అతని స్థితిని ఉన్నతీకరించుగాకా!. అల్లాహ్ అతని పిల్లలను తన రక్షణలో ఉంచుకొను గాకా!.

జుమా నమాజ్ తర్వాత, నేను మృతుల అంత్యక్రియల ప్రార్థన చదివించుతాను.

**(11వ పేజీ తరువాత)** అదే విధముగా హుజూర్ అఖ్దస్ ఇలా తెలిపారు:

" మనలో ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలించుకోవాలి. మనం ఏ స్థాయి మేరకు మనలో పవిత్ర మార్పును తెచ్చుకున్నాము?. మనం ఏ స్థాయి మేరకు మన పిల్లలను జమాఅత్‌తో అనుసంధానం చేయుటకు ప్రయత్నిస్తున్నాము. ఏ స్థాయి మేరకు మనం ఖుర్‌ఆన్ బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నాము?. ఎలాంటి నడవడిక అనగా అన్యులు కూడ మనలను చూసి వీరు మనకంటే గొప్ప ముసల్మానులు అనేఅంతగా. ఇస్లాం వ్యతిరేకులు మన నడవడికను చూసి ఇస్లాం వైపు ఆకర్షించునట్లు ఉన్నాయా?. ఒకవేళ మనం ఈ ప్రామాణికాన్ని పొందినచో ఇన్షా అల్లాహ్ ఈ విషయాలు మనలను అల్లాహ్ తాలా సామీప్యతను పొందుటకు అర్హులను చేయును. ఫలితముగా మనం సంఖ్యా పరంగా కూడ అభివృద్ధి చెందుటకు దోహదపడుతుంది. జమాఅత్ వ్యతిరేకముగా ఉన్నటు వంటి వ్యతిరేకులు ఒక రోజు గాలిలో కలిసిపోతారు. అల్లాహ్ తాలా మీ అందరికి మరియు నన్ను కూడ విశ్వాసంలో మరియు నమ్మకంలో మిక్కిలి పటిష్టతను అనుగ్రహించుగాకా!. అనుక్షణం మీ అందరిని తమ సంరక్షణతో కాపాడుగాకా!. శత్రువుల ప్రతి ఎత్తుగడను మట్టిలో కలుపుగాకా!. "**(జుమా ప్రసంగం 24 సెప్టెంబర్ 203, అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 8 అక్టోబర్ 2013)**

చివరిలో చేయునట్టి దుఆ ఏమిటనగా, అల్లాహ్ తాలా మనందరికి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపదేశాలను శ్రద్ధగా ఆలకించు మరియు అందుకు అనుగుణముగా ఆచరించు భాగ్యాన్ని కల్పించుగాకా! అదే విధముగా మన సంతానంను, వారి సంతానంను కూడ ఆయా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకునుటకు తగిన ప్రయత్నం చేయు భాగ్యమును కల్గించుగాకా! ఆమీన్.

వ ఆఖీరుద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

---

ప్రపంచంలో రెండు రకాల ఉనికిలు మనుగడలో ఉన్నాయని అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఉదాహరణగా తెలిపాడు. మొదటి ఉనికి కేవలం తాత్కాలికమైనది మరియు సమయం సందర్భములను అనుసరించి వెలుగులోకి వస్తుంది. వాటిలో మానవ జాతికి చెందిన ఏ తెగకు ఎలాంటి నిజమైన ప్రయోజనం, లాభం ఉండదు. రెండవది ఈ ప్రపంచపు వ్యవస్థలో భాగమైనది. దాని వలన ప్రజానికానికి ఏదో ఒక విధమైన ప్రయోజనం మరియు లాభములు కల్గుతుంటాయి. ముందు ప్రస్తావించినవి ప్రపంచంలో నురుగు వలే పైకి ఎగురుతుంది. మరల అదే నురుగు వలే నేలపై కూలిపోతుంది. కాని తరువాత ప్రస్తావించినవి స్థిరముగా ఉంటాయి. వాటికి ప్రపంచంలో నిలకడ ఉంటుంది. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **అమ్మజబదు ఫయజ్‌హబు పుఫాఅన్ వ అమ్మ మా యన్‌ఫహున్నాస ఫయమ్‌కుసు ఫిల్ అర్‌జి (అర్రాద్:18)** అనగా నురుగును పోలినటు వంటి వస్తువులు అప్పుడప్పుడు వస్తుంటాయి, పోతుంటాయి. కాని ప్రయోజనకరమైన వస్తువులు స్థిరముగా ఉంటాయి. ప్రపంచంలో వాటికి నిలకడ కూడ ఉంటుంది. ఈ సూత్ర ప్రాయంగా మనం పూర్వపు గ్రంథాలపై దృష్టిని కేంద్రీకరించినచో " ప్రపంచానికి ఏదో ఒక విధముగా ప్రయోజనకరమైన వాటిని అల్లాహ్ తాలా ఏదో ఒక కారణంతో వాటి స్థిరత్వమునకు కొన్ని ఏర్పాట్లను చేశాడనే ఆనంద ధాయకమైన దృశ్యం మనకు కనిపిస్తుంటుంది. ఎంతగా అంటే అతి సూక్ష్మమైన ప్రాణులను మరియు చులకనగా చూసే ఔషధ మెక్కల జీవనాన్ని కొనసాగించు వ్యవస్థను ఏర్పాటు చేశాడు. అవి కనుమరుగు కాకుండ మరియు మొలకెత్తకుండా అడ్డుకునే వారదులన్నింటి నుండి కాపాడబడుటకు సృష్టియొక్క రహస్య హస్తము పనిచేస్తూనే ఉన్నది. పూర్వ గ్రంథాలను శ్రద్ధతో ఆధ్యాయనం చేసినచో " మానవజాతికి ఎంత ఎక్కువగా ప్రయోజనాత్మకమైన వస్తువులు ఉన్నాయో వాటిని అల్లాహ్ తాలా అంతే జాగ్రతగా రక్షించే ఏర్పాట్లను, పటిష్టమైన విశాల వ్యవస్థను ఏర్పాటు చేశాడు " అనే రహస్యము కూడ మనకు తెలుస్తుంది. ఖుర్‌ఆన్ షరీఫ్ ను రక్షించు వాగ్దానము కూడ ఈ కోవలోకి చెందినదే. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **ఇన్నా నహ్‌ను నజ్జల్‌న జ్జిక్‌ర వ ఇన్నా లహు లహాఫిజూన్** (హిజర్:10) అనగా దైవ గ్రంథమైన ఖుర్‌ఆన్ ఒక శాశ్వతమైన జ్ఞాపకంగా నిర్ధారించబడింది. అంతేగాకా దాని ద్వారా ప్రళయ దినము వరకు ప్రజలను మేల్కొలుపుతూ ఉండాలని అల్లాహ్ తాలా కోరుకుంటున్నాడు కావున అందుకే అల్లాహ్ తాలాయే స్వయముగా ఖుర్‌ఆన్‌ను కాపాడుతానని తెల్పినాడు. అంతేగాకా బహిర్గతముగా మరియు భావపరంగా రెండు విధాలుగా సురక్షితముగా ఉండునట్లుగా ఎల్లప్పుడు తగిన ఏర్పాట్లు చేస్తానని తెల్పినాడు. ఒక విధముగా చెప్పదలచినచో ఖుర్‌ఆన్ ను రక్షించు అంశంను " జికర్ " అనే చిన్న పేరులో పొందుపర్చినాడు.

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపన్యాసములు మరియు ప్రసంగాల నుండి ప్రయోజనాన్ని పొందు ప్రాధాన్యత మరియు శుభములు'**

---

అనగా: తమ ప్రభువు పిలుపును అనుసరించిన వారికి మేలు కలుగును. అతని పిలుపునను సరించని వారు, భూమి నందున్న దంతయు, దానికి సమానముగా ఇంకానున్నను దానిని ఒసంగితమ ప్రాణములను తక్కించుకొనుటకు వారు ప్రయత్నింతురు. చాలా దుర్గణన వున్నవారు వీరే. వారి నివాసము నరకము. అది ఎంతో నిష్కుర ప్రదేశము.

గౌరవనీయులైన సభాధ్యక్షుల వారు, ప్రముఖ శ్రోతలారా! ఈ భవదీయుడి ఉపన్యాస శీర్షిక " హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపన్యాసములు మరియు ప్రసంగాల నుండి ప్రయోజనాన్ని పొందు ప్రాధాన్యత మరియు శుభములు" గా నిర్ణయించబడింది.

శ్రోతలారా! మనం ఎంతో అదృష్టవంతమైన జమాతక్‌కు చెందినవారము. అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన నేటి కాలంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాల మేరకు ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించు మరియు ప్రవక్తృత్వ విధానంలో కొనసాగునట్టి ఖిలాఫత్ పట్ల విధేయతను చూపుతూ ఫలితముగా వైభవంతమైన ఆధ్యాత్మిక మరియు బాహ్య శుభముల భాగ్యమును మనము పొందుతున్నాము. ఇమాం మహ్దీ అలైహిస్సలాం ఎంత గొప్ప స్వభావికులు అనగా వారిని గూర్చి అల్లాహ్ తాలా " వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రతీక " అని తెల్పినాడు. కావున జుమా అధ్యాయంలో అల్లాహ్ తాలా ఈ విధముగా పేర్కొన్నాడు.

**హువల్లజి బఅస ఫిల్ ఉమ్మియ్యాన రసూలన్ మ్మిన్‌హుం యత్‌లూ అలైహిం ఆయాతిహీ వయుజక్కీహిం వయుఅల్లిముహుల్ కితాబ వల్ హిక్మత వ ఇన్ కానూ మిన్ ఖబ్‌లు లఫీ జలాలిన్ మ్ముబీన్.**

అనగా : నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథము మరియు వివేకపు బోధనలను బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములలో పడియుండిరి.

మరల తదుపరి సూక్తిలో ఇలా తెలిపాడు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన అవతరణ ఏ విధముగానైతే ఇస్లాం ప్రథమ కాలంలో జరిగినదో అదే విధముగా ఇస్లాం చివరి కాలంలో కూడ ప్రతీకగా అవతరించ బడుతారు. ఆ సమయంలో కూడ వారు ఈ పనులనే నెరవేర్చుదరు. కావున ఇలా తెలిపాడు.

**వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం వహువల్ అజీజుల్ హకీం.**

అనగా వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తిమంతుడు, వివేక వంతుడు.

కావున ఒక విధముగా చెప్పదలచినచో ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అవతరణ నిజానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణగానే భావించవచ్చును. ఇస్లాం ప్రారంభ కాలంలో అవతరించినప్పుడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేపట్టిన బాధ్యతలే ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బాధ్యతలుగా పేర్కొనబడ్డాయి. అనగా అల్లాహ్ యొక్క సూక్తులను చదివి వినిపించడం, మనస్సులను పవిత్రముగా చేయడం, ఖుర్‌ఆన్ బోధనలను మరియు అందులో పేర్కొనబడిన వివేకములను వివరించడం. గత పూర్వీకులు కూడ ఈ సూక్తిని విశ్లేషిస్తూ అవతరించబోవునట్టి మహ్దీలో ప్రవక్తలందరికి నాయకుడైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి తేజస్సులు అంతర్లీనమై ఉంటాయి అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హజ్రత్ షా వలి ఉల్లాహ్ సాహెబ్ ముహద్దిస్ దిల్లి గారు తమ పుస్తకం అల్ ఖైరుల్ కసీర్‌లో ఇలా పేర్కొన్నారు.

అర్థం: హజ్రత్ షా వలీ ఉల్లాహ్ సాహెబ్ ముహద్దిస్ దిల్లి గారు ఒక భవిశ్యవాణి రూపంలో ఈ విధముగా పేర్కొన్నారు: " ప్రవక్తల నాయకులు సల్లల్లాహు అలైహి వసల్లం గారి తేజస్సులను తమలో అంతర్లీణం చేసుకొను హక్కును మసీహ్ మౌవూద్ కల్గియుండును. మసీహ్ మౌవూద్ అవతరించినప్పుడు ఒక సాధారణ సమాజీకుడిగానే అవతరించునని ప్రజలు భావిస్తున్నారు. కాని అలా కాదు. నిజానికి వారు ముహమ్మద్ (స) పేరు భావమును మరియు హుజూర్ (స) గారి స్వచ్ఛమైన ప్రతీకగా నిలిచెదరు. " **(జుమా ప్రసంగం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా 5 ఏప్రిల్ 1985)**

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వర్తమాన ఇమాం గారికి ఉండవలసిన ఏయే శక్తులను గూర్చి ప్రస్తావించారో వాటిలో ఒకటి అపారమైన విజ్ఞానం. అనగా అల్లాహ్ తాలా తాను అవతరింపజేయు నట్టి ఖలీఫాకు ధార్మిక మరియు ప్రాపంచిక విజ్ఞానం అపారముగా అనుగ్రహించును. వారు అలైహిస్సలాం ఈ విధముగా తెల్పుచున్నారు.

"మూడవ శక్తి అపారమైన విజ్ఞానం. ఇది ఇమాం కొరకు తప్పనిసరి. ఈ ప్రత్యేకత తప్పకుండా ఉండాలి. ఎందుకనగా ఇమాం అనే పదంలో ఉన్నటు వంటి భావము అన్ని వాస్తవికతలు, సత్యములు మరియు అభిమానంనకు కావలసిన అభీష్టము మరియు సత్యత, విధేయతలో ప్రగతని సాధించుటను కోరుకుంటుంది. అందుకే వారు తమ ఇతర శక్తియుక్తులన్నింటిని ఈ సేవలోనే ఖర్చు చేస్తుంటారు. అంతేగాకా ఎల్లప్పుడు **రబ్బిజిద్‌ని ఇల్‌మా** అనే దుఆ చేస్తూ ఉంటారు. ముందు నుండే అందుకు కావలసిన ఆసక్తి, కృషి పట్టుదల వారిలో ఉంటాయి. అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి అపారమైన పరిజ్ఞానం లభిస్తుంటుంది. అంతేగాకా అతని కాలంలో మరేవరు కూడ ఖుర్‌ఆన్ భావాలను , మహత్యముల ప్రాధాన్యతలను, సత్య నిదర్శనంను వివరించు ప్రక్రియలో వారికి సమానులుగా ఉండరు. వారికి ఉన్నటు వంటి పరిజ్ఞానం ఇతరుల విజ్ఞానంను సరిచేయుటకు దోహద పడుతుంది. ఒకవేళ ఏదేని ధార్మిక విషయంలో ఎవరి అభిప్రాయమైన వారి అభిప్రాయానికి భిన్నముగా ఉన్నచో వారి అభిప్రాయమే సరైనదై ఉంటుంది. ఎందుకనగా సత్యప్రదమైన పరిజ్ఞానంను గ్రహించడంలో దివ్యతేజస్సు అతనికి సహాయం చేస్తుంది. అలాంటి కిరణాలతో ప్రకాశించునట్టి అట్టి తేజస్సు ఇతరులేవరికి అనుగ్రహించబడదు. **వ జాలిక ఫజులుల్లాహి యూతిహీ వన్‌య్యషాఉ** .కావున ఏ విధముగానైతే ఒక కోడి కోడిగ్రుడ్లను తన రెక్కల క్రిందికి తీసుకొని వాటిని కోడి పిల్లలుగా చేస్తుందో , మరల ఏ విధముగానైతే ఆ పిల్లలను తన రెక్కల క్రిందికి తీసుకొని తన సామర్థ్యములను వాటిలోకి చేరవేస్తుందో అదే విధముగా ఈ వ్యక్తి కూడ తన ధార్మిక పరిజ్ఞానం ద్వారా తమ అనుచరులను వివేకవంతులుగా తీర్చి దిద్దుతారు. అంతేగాకా వారి నమ్మకం మరియు పరిజ్ఞానంను కూడ పెంపొందిస్తారు.

అంతేగాకా ఆ తోటకు అల్లాహ్ తాలా వైపు నుండి తోటమాలిగా నియమించ బడుతాడు. కావున ప్రతి ఆరోపణకు సమాధానం ఇవ్వడం, ప్రతి ఆరోపకుడి నోటిని మూయించడం అతని బాధ్యత అవుతుంది. కేవలం ఆరోపణలకు సమాధానం ఇవ్వడమే కాకుండా ఇస్లాం యొక్క విశిష్టతలను మరియు ప్రత్యేకతలను ప్రపంచం ముందు ప్రస్తావించడం కూడ అతని బాధ్యతయే అవుతుంది. కావున ఇలాంటి వ్యక్తి చాలా గౌరవించబడుటకు మరియు ప్రశంసించబడు హక్కును కల్గియుంటాడు. ఎందుకనగా అతని ఉనికి ద్వారా ఇస్లాం యొక్క సజీవత్వం బహిర్గతమవుతుంది. అంతేగాకా అతడు ఇస్లాంకు తలమానికంగా మరియు అతని దాసులందరిపై సత్యనిదర్శకుడిగా నిలుస్తాడు. కావున అతనిని వీడడం ఏ ఒక్కరికి కూడ అనుమతించ బడదు. ఎందుకనగా అతడు అల్లాహ్ తాలా యొక్క సంకల్పం మరియు అభీష్టం మేరకు ఇస్లాం గౌరవాన్ని కాపాడు మురబ్బిగా మరియు ముసల్మానులందరి సానుభూతి పరుడిగా, ధార్మిక మహత్యముల పరిదిని ఆధీనపర్చుకున్న వాడిగా నిలుస్తాడు. ఇస్లాం మరియు అవిశ్వాసం అనే ప్రతి ఓడరేవులలో అతడే సహాయకుడిగా నిలుస్తాడు. అతని పవిత్రమైన మనస్సుయే అవిశ్వాస స్వాభావంను దూరం చేస్తుంది. అతడు రేపటి ఆశాకిరణంగా మిగిలిన వారందరు అతని భాగాలుగా పనులు చేస్తుంటారు."

**(జరూరతుల్ ఇమాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 13, పేజి 479-481)**

నేటి కాలంలో ప్రవక్తృత్వ విధానం ద్వారా వెలువడే ఆదేశాలు, ఉపదేశాలకు ఎలాంటి ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నది అనే విషయం దీని ద్వారనే తెలుస్తుంది.

ఇంతటి వైభవంతమైన ఖిలాఫత్ ను గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఈ ఖిలాఫత్ ప్రవక్తృత్వ విధానంపై కొనసాగుతుంది. ఈ పరంగా చూసినచో ఈ ఖిలాఫత్ దాని వైభవం మరియు స్థాయిలో ప్రవక్తృత్వ శుభములన్నింటిని కల్గియున్నది అర్థమవుతుంది.

హజ్రత్ అఖ్దస్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇట్టి ఖిలాఫత్‌ను అల్లాహ్ తాలా యొక్క ద్వితీయ శక్తిగా పేర్కొంటూ జమాఅత్ ఈ క్రింది విధమైన శుభవార్తను అందించారు. " అల్లాహ్ తాలా దీని ద్వారా జమాఅత్‌కు అశేషమైన వైభవంతమైన శుభములను అనుగ్రహిస్తాడు. ఈ ఖిలాఫత్ ద్వారనే ఇస్లాం ప్రపంచ వ్యాప్తముగా విజయాన్ని సాధిస్తుంది. హుజూర్ (అ) ఇలా తెలిపారు.

"మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము

వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితియ శక్తిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతోనే ఉండును. ఈ దైవ వాగ్దానం బరహీనే అహ్మదియ్యలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెలిపెను. " **(అల్ వసియ్యత్ పేజి :7)**

కావున అహ్మదియ్య ఖిలాఫత్ ఒక ద్వితియ శక్తి. దీని ద్వారా అల్లాహ్ తాలా ఖిలాఫత్ అభిమానులకు ప్రళయదినము వరకు ఇతరులపై ఆధిక్యతను ప్రసాదిస్తాను అని వాగ్దానం చేశాడు. ఈ ఆధిక్యతను సాధించుటకై మనకోసం ఒక నిబంధన గలదు. అదేమనగా మనం వర్తమాన ఖలీఫా గారి ఉపదేశాలను, ఆదేశాలను విధేయతతో కూడిన సంకల్పంతో ఆలకించి మనస్ఫూర్తిగా వాటిని ఆచరించవలెను. ఎందుకనగా ఇవి ఆకాశం నుండి వర్షించిన పాలను పోలియుండును. వీటిని గూర్చి వాటిని మనస్సులో మరియు మేధస్సులో పదిల పర్చుకోనుము అనే దైవవాణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై అవతరించినది.

శ్రోతలారా! హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా ఇలా తెలిపాడు. " ఆకాశం నుండి పాలు వర్షిస్తున్నాయి. వాటిని పదిలపర్చుకొనుము. " **(తజ్కిర:558)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దైవవాణిని వివరిస్తూ ఇలా తెలిపారు. యా అహ్మదు ఫాజతిర్రహ్మతి అలా షఫతీక కలామి ఉఫ్‌సహాతు మిన్ లుదున్ని రబ్బేకరీం అనగా ఓ అహ్మద్ ! నీ పెదాల నుండి దైవవాణి (దైవ కరుణ) వెలువడుతున్నది. నీ వాక్యములు దేవుని వైపు నుండి విశ్లేషణలుగా మార్చబడ్డాయి.

ఇదే ఆ పాలు మరియు దైవ కరుణ. ఇవే నేడు ద్వితియ శక్తికి ప్రతీకలైన వారి నుండి మన వరకు చేరుతున్నాయి. **(తజ్కిర:558)**

ఈ ఆకాశ పాలు గత 125 సంవత్సరాలుగా మనపై ఇతరులపై వర్షిస్తూనే ఉన్నాయి. అహ్మదియ్య జమాఅత్ ప్రారంభమైన మొదటి ఖిలాఫత్ నుండి 5వ ఖిలాఫత్ వరకు గల చరిత్రను మనం చూసినట్లయితే మనకు స్పష్టముగా తెలియునట్టి విషయమేమనగా, ఈ వర్షం ప్రతి ఖిలాఫత్ కాలంలో వర్షించడమే కాకుండా, పరిస్థితులకు అనుకూలంగా ప్రపంచం మొత్తాన్ని ప్రయోజనాత్మకముగా తీర్చి దిద్దింది.

ఈ వర్షం విశ్వవ్యాప్తముగా వర్షించింది. అంతేగాకా ప్రాపంచిక రాజులకు కూడ మార్గదర్శకం చేసింది. వారికి రాజరికపు విధానాలను నేర్పించింది. ఇస్లామీయ బోధనలను అనుసరించి వారికి వారి బాధ్యతలను గూర్చి విడమర్చి చెప్పింది. మరోవైపు ప్రపంచపు ప్రతి వైజ్ఞానికుడిని అతడు అర్థశాస్త్రములో ప్రావీణ్యుడైనను, సామాజిక శాస్త్రములో ప్రావీణ్యుడైనను లేదా సామాన్య శాస్త్రములో ప్రావీణ్యుడైనను, లేదా వైద్య శాస్త్రములో ప్రావీణ్యుడైనను లేదా ఖగోళ శాస్త్రములో ప్రావీణ్యుడైనను, లేదా చారిత్రక ఘట్టాలలో ప్రావీణ్యుడైనను లేదా ధార్మిక శ్రాస్తములో ప్రావీణ్యుడైనను వారందరికి ఉత్తమమైన విధముగా మార్గదర్శకం చేసింది.

ప్రతి ఒక్కరి బలహీనతలను, తప్పిదాలను చూపెట్టింది. ఈ క్రమంలో చూసినచో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి ద్వారా బరాహీనే అహ్మదియ్య ను బలపర్చుట అనే పుస్తకం, ఖుర్ఆన్ పాఠములు, వైద్యశాస్త్రముకు సంబంధించి వారి పుస్తకాలు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు ద్వారా రాజకీయ నాయకులకు సలహాలు ఇవ్వడం, అర్థశాస్త్రముపై చేసిన ప్రసంగాలు, సామాన్య శాస్త్రములోని నిగూఢ ఆంశాలు, హుజూర్ రజి గారి దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, తఫ్సీరే కబీర్, ఇస్లాం కా ఇఖ్తిసాది నిజాం, అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం, దావతుల్ అమీర్ వంటి అద్భుతమైన ప్రసంగాలు మరియు మహత్తరమైన రచనలు వెలువడినాయి.

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారు బైతుల్లాహ్ నిర్మాణం యొక్క ఉద్దేశంను గూర్చిప్రపంచీకులకు మార్గదర్శకం చేయడం, ఆర్థిక పరమైన సమస్యలకు పరిష్కారం చూపడం కోసం ప్రసంగాలు చేయడం, పాకిస్తాన్‌కు చెందిన పాలకులు అహ్మదియ్య జమాఅత్‌కు వ్యతిరేకముగా ముస్లిమేతరులు అని చేసిన తీర్మాణంపై వారికి సమాధానాలు ఇవ్వడం, రాబోవు కాలంలో వెలువడే దుష్ప్రభావాలను గూర్చి చిత్రీకరించినట్లుగా నచ్చజెప్పడం. దానిని నేటి ఆ దేశ విజ్ఞానవంతులు కూడ అంగీకరించడం. ధార్మిక పరిజ్ఞానంనకు చెందిన ప్రచార, శిక్షణ ప్రసంగాలు మరియు ఉపన్యాసాలు. ప్రతీ ఆంశంను గూర్చి సూక్ష్మమైన విధముగా వివరణలు ఇవ్వడం. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారు అధునాతనమైన సాంకేత పరిజ్ఞానంను గూర్చి ఖుర్ఆన్ కరీంలో పొందుపర్చిన ఆంశాలను వివరణాత్మకముగా తెలియజేయడం, ఈ క్రమంలో ప్రపంచీకుల ముందు ప్రశ్నోత్తర కార్యక్రమాల ద్వారా సంతృప్తి కరమైన సమాధానాలను అందించడం, హోమియోపతికి చెందిన వైద్యంలో అపారమైన పరిశోధనలు. వాటి ద్వారా ప్రపంచానికి ప్రయోజనాత్మకమైన వైద్యంను అందించడం. నేడు హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇస్లామీయ చరిత్రపై పూర్తి ఆధారాలతో విశ్వాస భరితమైన జుమా ప్రసంగాలను ప్రసంగించడం, ప్రపంచదేశాలకు చెందిన పాలనాధిపతులకు లేఖలను వ్రాస్తూ, లెక్చర్లు ఇస్తూ ఇస్లామీయ బోధనల ద్వారా ప్రపంచ శాంతికి ప్రయత్నించడం. అదే విధముగా విశ్వాసభరితమైన విద్యా, విజ్ఞాన, ప్రచార మరియు వ్యవస్థీకృతమైన ఆంశాలపై జుమా ప్రసంగాల ద్వారా జమాఅత్ సభ్యులకు శిక్షణలు ఇవ్వడం. వారికి బైఅత్ యొక్క ఉద్ధేశంను గూర్చి తెలియజేయడం. ఇవన్నియు కూడ ఆకాశం నుండి వర్షింపబడుచున్న పాలు. దీనిని గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ఈ క్రింది విధముగా దైవవాణి అవతరించినది. ఆకాశం నుండి చాలా పాలు వర్షింపబడ్డాయి, వాటిని జాగ్రతపర్చుము. ఈ కరుణయే మొదటి శక్తికి ప్రతిరూపమైన ఉనికి పెదాల నుండి వెలువడినాయి. ఆ తరువాత నిరంతరం ద్వితియ శక్తి యొక్క ప్రతీకలైన మహోన్నతుల నుండి కూడ వెలువడుతూనే ఉన్నాయి.

శ్రోతలారా! అల్లాహ్ తాలా ఈ ఆధ్యాత్మిక శక్తులను ప్రథమ శక్తి మరియు ద్వితియ శక్తికి ప్రతీకలైన వారిపై రాత్రింభవళ్ళు అవతరింపజేయడమే కాకుండా, మన శారీరక మరియు ఆధ్యాత్మిక జీవితానికి తప్పనిసరి అని నిశ్చయించినాడు. అంతేగాకా విశ్వాసులకు ఈ విధముగా తెలిపాడు. ఎప్పుడైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్త మీకు ఆధ్యాత్మిక జీవితాన్ని అందించుటకు పిలిచినచో వారి మాటలను శ్రద్ధతో వినండి!, ఆపై వారి పిలుపుకు సమాధానాలు కూడ ఇవ్వండి!. వారి మాటలను మీ మనస్సులో మరియు మేధస్సులో పదిలపర్చుకోండి. మరల ఇలా తెలిపాడు.

ఎవరైతే దేవుని వాక్యములను తూచ తప్పకుండా పాటిస్తారో వారి కొరకే ప్రయోజనమే ప్రయోజనం గలదు. ఎవరైతే ఆయా ఆదేశాలను పాటించరో వారు ఈ ప్రపంచంలో ఉన్నటు వంటి సంపదలన్నింటిని ఖర్చు చేసిన కూడ వారు దుష్ఫలితముల నుండి బయటపడలేరు. దురదృష్టం వారిని వెంబడించడమే కాకుండా వారి వారసులను కూడ వెంబడిస్తూనే ఉంటుంది. (అర్రాద్:19)

కావున సోదరులారా!. వర్తమాన ఖలీఫా ఉపదేశాలను శ్రద్ధగా ఆలకించాలి. కేవలం ఆలకించడమే కాకుండా ఆలకించడం కోసం తపన పడాలి. ఈ తపనయే ప్రతి విశ్వాసికి చివరికి శాశ్వతమైన సౌభాగ్యమును మరియు మోక్షమును మరియు ప్రశాంతమైన జీవితానికి వారసులను చేస్తుంది. అంతేగాకా వారి సంతానం , సంతానపు సంతానం కూడ ఈ తీయటి చెలిమ నుండి ప్రయోజనాలను పొందుతూనే ఉంటాయి. వర్తమాన ఖలీఫా గారి ఉపదేశాల ప్రాధాన్యతను గూర్చి మనం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి ఒక ఉపదేశాన్ని ఎల్లప్పుడు దృష్టియందుంచుకోవాలి.



హుజూర్ రజి ఇలా తెలిపారు "అల్లాహ్ తాలా ఎవరినైతే ఖలీఫాగా ఎన్నుకుంటాడో అతనికి అట్టి కాలానికి సంబంధించిన అన్ని రకాల విద్యలను అందిస్తాడు. అంతేగాకా తన స్వభావాలన్నింటిని అతనికి అనుగ్రహిస్తాడు. "

**(అల్‌ఫుర్ఖాన్, మే / జూన్ 1967, పేజి 37. ఖుత్బాతే మస్రూర్ సంపుటి 1)**

మరల ఇలా తెలిపారు. " ఖిలాఫత్ యొక్క అర్థమేమనగా, ఎప్పుడైతే వర్తమాన ఖలీఫా నోటి వెంట ఏదేని పదం వెలువడుతుందో అప్పుడే అన్ని రకాల స్కీంలను, సలహాలను, వ్యూహాలను ప్రక్కకు పడవేయవలెను. అంతేగాకా ఇకపై వర్తమాన ఖలీఫా నుండి ఆదేశించబడిన స్కీం లేదా ప్రణాళిక, వ్యూహం ప్రయోజన కరమైనదని అర్థం చేసుకోవాలి. ఎప్పటి వరకైతే ఈ స్ఫూర్తి జమాఅత్ సభ్యులలో జనించదో అప్పటి వరకు ప్రసంగాలన్ని వృధాగానే మిగిలిపోతాయి. స్కీంలు ప్రక్కన పడిపోతాయి, ప్రణాళికలు అన్నియు నిష్ప్రయోజనమై పోతుంటాయి. "

**(జుమా ప్రసంగం, జనవరి1936, అల్‌ఫజల్ జనవరి 31, 1936)**

కావున వర్తమాన ఖలీఫా గారి ఉపదేశాల విశ్వాసుల ప్రాణంగా భావించ బడుతుంది. ఆ ఉపదేశాలను ఆలకించడం, వాటికి అనుగుణముగా నడుచుకోవడమే వారి జీవితంగా మారిపోతుంది. అలా చేయడం వలనే విశ్వాసులకు శాశ్వతమైన జీవితం ప్రసాదించబడుతుంది. ఇందుకోసమే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మన భారతదేశ ప్రజలకు నాలుగు సిద్ధాంతాల కార్యక్రమాన్ని సూచించారు. అందులోని ఒక సిద్ధాంతం మనం హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగాన్ని ప్రత్యక్షముగా వీక్షించడం. మనతో పాటు మన పిల్లలకు కూడ వినిపించేలా చేయడం. హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణుల మేరకు ఆకాశం నుండి వర్షింప బడుచున్న పాలుగా వర్ణించవచ్చును. అల్ హందులిల్లాహ్ ఈ పాలు ప్రతి శుక్రవారం విశ్వాసుల ఇళ్ళ వరకు చేరుకుంటున్నాయి. ఈ విషయంను గూర్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఒకానోక సందర్భములో ఈ విధముగా తెలిపారు.

" దీనిని అల్లాహ్ తాలా యొక్క ఉపకారంగా మనం చెప్పుకోవచ్చును. అతడు నేటి కాలంలో వేలాది మైళ్ళ దూరం ఉన్నప్పటికి ఎంటిఏ ద్వారా జమాఅత్ మరియు ఖిలాఫత్‌ను అనుసంధానం చేశాడు. అందుకే నా జుమా ప్రసంగాలను, ఇతర వివిధ కార్యక్రమాలను తప్పకుండా వినాలి. నేను సేకరించిన సమాచారం మేరకు కొంత మంది పదవి దారులు కూడ జుమా ప్రసంగాలను క్రమం తప్పకుండా వినడంలేదని తెలిసింది. ఈ జుమా ప్రసంగాలను సమయస్ఫూర్తికి అనుకూలంగా ఇవ్వడానికి ప్రయత్నించడం జరుగుతుంది. అందుకే మీకు మీరుగా ఎంటిఏతో ముడిపడుటకు తప్పకుండా ప్రయత్నించండి. తద్వారా ప్రపంచానికి అహ్మదియ్య బోధనలను ఏకీకృత సమయంలో పరిచయం చేయవచ్చును."

**(జుమా ప్రసంగం 27 సెప్టెంబర్ 2013, అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 18 అక్టోబర్ 2013)**

ఈ జుమా ప్రసంగాలు అనేక అంశాలతో కూడి ఉంటాయి. కొన్ని సందర్భాలలో వాటిలో శిక్షణ మరియు ఉత్తమ సుగుణాలకు చెందిన అంశాలు ఉంటాయి. వాటిలో నమాజ్‌ల విధి విధానాలను గూర్చి నేర్పించడం జరుగుతుంది. నమాజ్‌లలో స్థిరత్వంను ఏర్పర్చుకొనుటకు తగిన ఉపదేశాలు ఉంటాయి. మస్జిద్‌ల ప్రాధాన్యత, వివిధ రకాల లక్షణాలు ఉదా॥ గర్వంను వదిలి వేయడం, మృదుత్వంను అలవర్చుకోవడం, సున్నితముగా సంభాషించడం, ఆతిథ్యం అందించడం వంటి సుగుణాల పద్ధతులను గూర్చి, సహనం వహించడంలోని ఉపయోగాలు, అల్లాహ్‌పై విశ్వాసం కల్గియుండడం అనగా, శాంతి సామర్యతలను స్థాపించడం, సోదరభావంను నెలకొల్పడం వంటి వాటి కోసం ఇస్లామీయ బోధనలు, ఖిలాఫత్‌ను గౌరవించు విధానం మరియు శుభములు, బైఅత్ ఉద్దేశం, విధేయత వలన లాభాలు, ఆర్థిక త్యాగాల ప్రాధాన్యత మరియు వాటి ప్రయోజనాలు, ప్రేమాభిమానాలను పెంపొందించడం, ఐకమత్యంతో జీవితాన్ని కొనసాగించడం కోసం తగిన బోధనలు, అల్లాహ్ తాలా సుగుణాల యొక్క విస్తారమైన భావజాలముల ప్రస్తావనలు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గార్ల జీవితపు అద్భుతమైన కోణాల ప్రస్తావన. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంపై చేసే ఆరోపణలకు సమాధానాలు, అహ్మదియ్య జమాఅత్ యొక్క సిద్ధాంతాలు, విపత్కర సమయంలో అహ్మదియ్య జమాఅత్ యొక్క వ్యవహార శైలి, ధార్మిక ప్రచారపు నేర్పులు, అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్ యొక్క ధన, ప్రాణ త్యాగాల విశ్వాస భరితమైన ప్రస్తావనలు. ప్రపంచ వ్యాప్తముగా నిర్వహించబడు వార్షిక బహిరంగ సభల విశ్వాస భరిత అంశాల ప్రస్తావనలు, జమఅత్ నిర్వాహణ పరమైన అంశాలను ఉద్దేశించి ప్రసంగాలు, ఉపన్యాసాలు, జమాఅత్ పదవి దారులకు విశ్వాస భరితమైన సూచనలు, దుఆల ప్రాధాన్యత, లాభాలు వంటివి ఉంటాయి.

జుమా ప్రసంగాల ద్వారనే కాకుండా ఈ ఆధ్యాత్మిక క్షీరం (పాలు) హుజూర్ గారి ఉపన్యాసాల రూపంలో కూడ ఉప్పొంగిపోతుంటాయి. వాటిలో హుజూర్ అన్వర్ గారు జమాఅత్ సభ్యులు మరియు ఇతరులకు ఏకకాలంలో ఇస్లాం మరియు అహ్మదియ్యత్ యొక్క అనుగ్రహాలను అందిస్తుంటారు.

ఈ జుమా ప్రసంగాలలో హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వివిధ దేశాలకు చెందిన మేధావులను, నాయకులను ఉద్దేశిస్తూ ప్రసంగించిన ప్రసంగాలు కూడ ఉన్నాయి. ఆయా ప్రసంగాలలో హుజూర్ గారు వారికి ప్రపంచ శాంతిస్థాపనకు కృషి చేయాలని, ఐక్యమత్యాన్ని సృష్టించుటకు ఇస్లామీయ బోధనల దృష్ట్యా న్యాయము, ధర్మమును పాటించాలని, ఇందుకోసం అందమైన ఇస్లామీయ బోధనలను కూడ వివరించారు. ఈ జుమా ప్రసంగాలు అన్యులకు ప్రయోజనాలను చేకూర్చడంతో పాటు మన అహ్మదీయులకు కూడ అంతేస్థాయిలో ప్రయోజనాలను ఇస్తున్నాయి. కావున వాటిని మనం చదివి, వాటిని సరిగ్గా అర్థం చేసుకొని ఇతరుల వరకు ఆ బోధనలను చేరవేయుటకు ప్రయత్నించాలి.

హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:

" అల్లాహ్ తాలాకు ఖిలాఫత్‌తో ఒక అనుబంధం ఉన్నది. కాలానికి అనుకూలమైన అంశాలను అల్లాహ్ తాలా ఖలీఫాలకు తెలియజేస్తాడు. అదే విధముగా కాలానికి అనుకూలంగా జమాఅత్ అవసరాలను కూడ ఖలీఫాకు తెలియజేస్తుంటాడు. ఖలీఫాల దృష్టి ప్రపంచ వ్యాప్త అవసరాలపై ఉంటుంది. ఏయే ఏయే విజ్ఞానంల అవసరం ఉంటుందో వాటిని అల్లాహ్ తాలా ఖలీఫాలకు నేర్పిస్తుంటాడు. ఏ విధముగానైతే అల్లాహ్ తాలా స్వయముగా తన ఖలీఫాలకు తేజస్సును అనుగ్రహిస్తుంటాడో అదే విధముగా విజ్ఞానాన్ని అందిస్తుంటాడు. ఎంతటి స్థాయిగల పండితుడికైన ఆ విజ్ఞానం లభించదు. ఇది దేవుని అనుగ్రహం. అల్లాహ్ తాలాయే నేర్పిస్తుంటాడు. అల్లాహ్ తాలాకు తన ధర్మం యొక్క అవసరాలను గూర్చి అందరి కంటే ఎక్కువ అవగాహన ఉంటుంది. ఎవరికైతే అతడు బాధ్యతలను అప్పగిస్తాడో వారికి ఆయా అవసరాలను గూర్చి సమాచారంను అందిస్తుంటాడు. "


**(జుమా ప్రసంగం, 26 ఫిబ్రవరి 1988, ఖుత్బాతే తాహిర్, సంపుటి 7, పేజి 109-110)**

అదే విధముగా మరల ఇలా తెలిపారు: " వర్తమాన ఖలీఫాకు అల్లాహ్ తాలా ఏయే ఏయే ధార్మిక పనులను గూర్చి తెలియజేస్తుంటాడో వాటిని వ్యక్తపరిచే విధానంను కూడ వారికి అనుగ్రహిస్తుంటాడు. వారు తెల్పే విషయాలలో నిజాయితి ఉంటుంది. ఇతరులు తెలిపే విషయాలలో నిజాయితి ఉండదు. అలాంటి ప్రభావం కూడ ఉండదు.

కావున ప్రతి ఖలీఫా వారి కాలానికి చెందిన పరిస్థితులకు అనుగణముగా హితోపదేశం చేస్తుంటారు. ఆ హితోపదేశాలు నిశ్చయముగా ఇతరుల హితోపదేశాల కంటే ఎక్కువ ప్రభావాన్ని కల్గియుంటాయి. అందుకు కారణం అల్లాహ్ తాలా ఏ బాధ్యతలను వారికి అప్పగించడం జరుగుతుందో స్వయముగా వాటి ఫలితాల దృష్ట్యా మరియు అల్లాహ్ తాలాతో వారికి ఉన్నటు వంటి అనుబంధం దృష్ట్యా ఖలీఫాకు తేజస్సును అనుగ్రహించడం జరుగుతుంది. "

**(జుమా ప్రసంగం 5 నవంబర్ 1991, ఖుత్బాతే తాహీర్ సంపుటి 10)**

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

ఈ సందర్భమును పురస్కరించుకొని నేను మరో విషయాన్ని కూడ తెలియ జేయాలను కుంటున్నాను. అదేమనగా మన అహ్మదీయులు కేవలం హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగాలు, ఉపన్యాసాలనే ప్రాధాన్యతను కల్గియున్నవని భావించకుండా హుజూర్ అన్వర్ గారి ప్రశ్నోత్తర కార్యక్రమాలు, హుజూర్ అన్వర్ గారి సూచనలు అన్నియు కూడ మనకు ప్రాధానత్యను కల్గియున్నవని భావించాలి. వాటి ద్వారా కేవలం మనం మన వ్యక్తిగతమైన మరియు జమాఅత్ పరమైన శిక్షణ కార్యక్రమాలలో సహాయం పొందడంతో పాటు ధార్మిక ప్రచారం దృష్ట్యా ఆయా ప్రశ్నోత్తర కార్యక్రమాలను శ్రద్ధతో ఆలకిస్తూ వాటిలోని ముఖ్యాంశాలను నోట్ చేసుకొని, అందుకు అనుగుణముగా నడుచుకోవాలి. ఆ తరువాత వాటిని గూర్చి ప్రపంచానికి తెలియజేయడం కూడ మన అహ్మదీయులు తప్పనిసరి బాధ్యతగా భావించాలి.

ఈ ప్రశ్నోత్తర కార్యక్రమాలలో నమాజ్ మరియు ఉపవాసాల ప్రాధాన్యత మరియు ఇమాంను అనుసరించు ప్రాధాన్యత, ఆర్థిక త్యాగాల శుభములు, జమాఅత్ ఆంశాలకు చెందిన ఇతర విషయాలపై సంతృప్తికరమైన సమాచారం అందించ బడుతుంది. అదే విధముగా వర్తమాన ఖలీఫా ద్వారా అంతర్జాతీయ్య స్థాయిలో దేవుని దాసుల హక్కుల నెరవేర్చు దృశ్యాలు కూడ మనకు కనిపిస్తుంటాయి. అట్టడుగు స్థాయికి చెందిన మరియు ప్రాపంచిక పరంగా వెనుకబడిన జాతుల మనోభావాలను దృష్టియందుంచుకొని న్యాయం, ధర్మం ప్రకారంగా వారి హక్కులను చెల్లించుటకు తగిన మహత్తరమైన హితోపదేశాలు కూడ ప్రపంచీకుల చెవులను తాకినట్లుగా మనకు కనిపిస్తుంటాయి.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జుమా ప్రసంగం 6 జూన్ 2014లో ఇలా తెలిపారు.

"ఖిలాఫత్ యొక్క ముఖ్యోద్దేశాలలో ఒకటి దేవుని దాసుల హక్కులను చెల్లించుట వైపు ఆసక్తిని కల్పించడం. వారి హక్కులను ఒప్పించడం, వాటిని స్థిరపర్చడం కోసం సామూహికముగా ప్రయత్నించడం, వాటిని చెల్లించుటకు ప్రయత్నింపజేయడం."

కావున ఈ ప్రోత్సహకాల ఫలితముగా ప్రపంచంలో వెలువడే విశ్వాస భరితమైన దృశ్యాలను మనం ప్రతి సంవత్సరం చూస్తూ వస్తున్నాము. ఈ సంక్షిప్త ఉపన్యాసంలో వాటినన్నింటిని ఇక్కడ ప్రస్తావించడం సాధ్యం కాదు.

శ్రోతలారా! ఈ భవదీయుడు ఇప్పుడు మీ ముందు ఒక విశ్వాస భరితమైన సత్యాన్ని ప్రస్తావించదలిచాడు. అదేమనగా వర్తమాన ఖలీఫా గారి జుమా ప్రసంగాలు మరియు ఉపదేశాలు కేవలం ప్రపంచ వ్యాప్తముగా ఒకేరకమైన అనుగ్రహాన్ని కురిపించడంతో పాటు నేటి కాలంలో కేవలం హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆధ్యాత్మిక శక్తియే ప్రపంచ ప్రజలందరిని ఒక్కతాటిపైకి తీసుకరాగలదు.

కొంచం ఆలోచించి చూడండి!. ప్రతి శుక్రవారం ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని ఖండాలకు చెందిన దేశాలలో నివసిస్తున్నటు వంటి ప్రజలు నల్లవారైనను, తెల్లవారైనను, ధనవంతులైనను, పేదవారైనను, విభిన్న భాషలను మాట్లాడేవారైనను, విభిన్న సామాజిక, సాంస్కృతికను కల్గియున్నవారైనను, మేధావంతులైనను, నిరక్షరాస్యులైనను, అందరు తమతమ ఇళ్ళలో వర్తమాన ఖలీఫా గారి జుమా ప్రసంగాన్ని ఆలకించుటకు కూర్చుంటారు. ఈ విధముగా ప్రపంచవ్యాప్తముగా ఐక్యత, కలిసికట్టుతనం వంటి అద్భుత దృశ్యాలు ప్రపంచం ముందు కనిపిస్తుంటాయి. సూర్యుడు తూర్పు దిక్కున ఉదయించడం నుండి ప్రారంభించి పశ్చిమ దిక్కున అస్తమించే వరకు మరియు చీకటి పడే వరకు ప్రపంచం మొత్తం ఈ జుమా ప్రసంగాన్ని వింటుంది. కొంచం ఆలోచించి చూడండి. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా కాకుండా మరెవరి ప్రసంగాన్ని ఈ విధముగా ప్రపంచం మొత్తం విధేయతతో ఆలకిస్తుందో చెప్పండి. ఇది కేవలం అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా గారి ప్రసంగం ఒక్కటే. శుభప్రదమైన ప్రతి శుక్రవారం, ఒక అంతర్జాతీయ్య ఆధ్యాత్మిక సమావేశంగా మనకు కనిపిస్తుంది. నిశ్చయముగా ఇది సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం మరియు అహ్మదియ్య ఖలీఫాల సత్యతకు ఒక గొప్ప నిదర్శనం. ప్రపంచంలో ఇలాంటి ఉదాహరణ మరెక్కడైన ఉన్నచో మనకు చూపించమని మన చాలెంజ్. కాని ఎవ్వరు కూడ ఇలాంటి ఉదాహరణను చూపించలేరు.

ఇదియే గాకుండా అంతర్జాతీయ్య ఐక్యతకు చెందిన మరొక విశ్వాస భరిత సత్యమేమనగా, ఇలాంటి విశ్వాస భరిత సంఘటన ఇంతకు ముందు ప్రపంచంలో ఎన్నడు ఇలా జరగలేదు. అదేమనగా, హుజూర్ అన్వర్ గారి ప్రతి జుమా ప్రసంగంను ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదియ్య మస్జిద్‌లలో తదుపరి శుక్రవారం రోజున సారంశముగా వినిపించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌లలో తూర్పు దిక్కుకు చెందినవైనను, పశ్చిమ దిశలో ఉన్నవైనను, నల్లజాతికి చెందినవారివైనను, తెల్లజాతికి చెందినవారివైనను అన్ని దేశాలలో, అన్ని ఖండాలలో, అన్ని దీవులలో నివసించుతున్న అహ్మదీయులందరు తమ తమ మస్జిద్‌లలో, మిష్నన్ హౌజ్‌లలో హుజూర్ అన్వర్ గారి గత జుమా ప్రసంగంను తమ జుమా ప్రసంగంగా శ్రద్ధతో వింటూ ఉంటారు. ఆయా ఉపదేశాలను ప్రపంచ వ్యాప్త అహ్మదీయులు విన్నప్పుడు వాటికి అనుగుణముగా నడుచుకొనుటకు ముందుకు వస్తారు. అప్పుడు అంతర్జాతీయ్య స్థాయికి చెందిన శక్తి రూపంలో వర్తమాన ఖలీఫా దుఆలు, దైవ శక్తులు ఖలీఫాగారి సహాయ సహకారముగా మారుతాయి. అహ్మదీయులు అల్పసంఖ్యాకులైనను అన్ని రంగాలలో శుభములకు, సఫలీకృతముల కు చెందిన అద్భుత దృశ్యాలను ప్రపంచం చూస్తుంటుంది. ప్రపంచం ఇంతకు ముందు ఇలాంటి అంతర్జాతీయ్య ఐక్యతను ఎప్పుడైన చూసిందా?. ప్రపంచ ముస్లిములకైన ముస్లిమేతరులకైన ఇలాంటి అందమైన విశ్వవ్యాప్త ఐక్యత కనివిందు చేసిందా?. ఒకవేళ కనిపించనిచో మరి అందరు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సురక్షితమైన కవచ కోటలోకి ప్రవేశించుటకు రండి!.

సత్యతతో మీరు నావైపునకు రండి!. ఇందులోనే మీకు శ్రేయస్సు గలదు!!.
నలువైపుల రాబంధులున్నాయి. నేనే మీకు సురక్షితమైన రక్షకుడను.

ఈ జుమా ప్రసంగాలు మరియు ఉపదేశాల వలనే ప్రపంచ వ్యాప్తముగా లక్షలాది మంది ప్రజలు ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను స్వీకరించారు. అలాంటి అద్భుత సంఘటనలను గూర్చి హుజూర్ అన్వర్ గారు తమ జుమా ప్రసంగాలలో మరియు జమాఅత్ పత్రికలలో, సంచికలలో విశ్వాస భరితముగా ప్రచురించబడ్డాయి.

కావున అహ్మదీయులమైన మనం ఎంతో అదృష్టవంతులం. సత్యతో కూడిన ఈ ఆధ్యాత్మిక పిలుపు స్వీకరించు భాగ్యము మనకు లభించినది. అల్లాహ్ తాలా మనలను వర్తమాన ఖలీఫా ద్వారా ఒక అంతర్జాతీయ సమాజంగా తీర్చిదిద్దినాడు. అల్లాహ్ తాలా వర్తమాన ఖలీఫా ద్వారా మనకు ధార్మిక ప్రాపంచిక విజ్ఞాన సంపదను అనుగ్రహించాడు. అల్లాహ్ తాలా వర్తమాన ఖలీఫా ద్వారా ప్రపంచానికి ఇస్లాం యొక్క శాంతి యుత బోధనలను పరిచయం చేయించాడు. అన్యులకు ఈ బోధనల వైపు ఆకర్శింపబడు భాగ్యాన్ని అనుగ్రహించాడు. కావున ఈ కానుకను గౌరవముగా చూసుకోవాలి. ఆయా ఆదేశాలను చాలా శ్రద్ధతో వినాలి. అందుకు అనుగుణముగా ఆచరించాలి. తమ రాబోవు తరాల వారిని కూడ వాటిపై ఆచరించునట్లు చూడడం మన అందరి బాధ్యత. హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు.

" ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడం కోసం అల్లాహ్ తాలా నేటి కాలంలో తన అనుగ్రహంతో మనకు ఎం.టి.ఏ ను ఒక మాధ్యముగా మలిచాడు. అదే విధముగా అల్ ఇస్లాం వెబ్‌సైట్ కూడ ఉన్నది. కావున వీటితో కూడ ముడిపడి ఉండుటకు ప్రయత్నించాలి. ప్రతి అహ్మదీయుడికి, యువకుడైనను, పురుషుడైనను, స్త్రీ అయినను అనుబంధాన్ని పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. జమాఅత్ వ్యవస్థలకు మరియు జమాఅత్ ఉపశాఖలకు కూడ ఇందుకై ప్రయత్నించవలెను. "

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్, 30 ఆగష్టు 2013) (7వ పేజీలో చదువుము)**

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 29 - MAY 2025, Issue No -22.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఖిలాఫత్‌తో ఎందుకు ముడిబడి ఉండాలి?.

## (హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు రజియల్లాహ్ అన్‌హు)

(1) ఎందుకనగా ఖిలాఫత్ ప్రవక్తుత్వపు విధానంలోని ఒక భాగం. ఇట్టి ప్రవక్తుత్వ విధానంను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మరల ప్రపంచంలో పున: ప్రారంభించి మరియు అది కొనసాగునట్లు చేశారు.

(2) ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమ కొన్ని రచనలలో తమ తదనంతరం ఖిలాఫత్ పరంపర కొనసాగుతుందని పేర్కొన్నారు.

(3) ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు పరమపదించిన సమయానికి జమాఅత్ సభ్యులందరు ఏకగ్రీవంగా హజ్రత్ నూరొద్దీన్ ఆఅజం రజియల్లాహ్ అన్‌హును ఖలీఫాగా ఎన్నుకోవడం అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ స్థాపించబడడం అల్లాహ్ తాలా అభీష్టం మేరకే అని నిరూపించబడుతుంది. అంతేగాకా ఈ ఖిలాఫత్ ఈ జమాఅత్‌లో ఇన్షా అల్లాహ్ ఎంతో ఉన్నతముగా, ఎంతో వైభవముగా ప్రళయ దినము వరకు కొనసాగుతుంది. కావున ఈ పరంపరతో ముడిపడి ఉండువారు ఎంతో అదృష్టవంతులు.

(4) ఎందుకనగా హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ నూరొద్దీన్ ఆఅజం రజియల్లాహు అన్‌హు గారు తమ 6 సంవత్సరాల ఖిలాఫత్ కాలంలో తమ ప్రసంగాలలో పదే పదే ఖలీఫాను అల్లాహ్ తాలాయే ఎన్నుకుంటాడు అని, తనను కూడ అల్లాహ్ తాలాయే ఖలీఫాగా ఎన్నుకున్నాడని, తమరి తరువాత కూడ అల్లాహ్ తాలా ఖలీఫాలను ఎన్నుకుంటాడు అని బలపరుస్తూ తెలిపారు.

(5) ఎందుకనగా హజ్రత్ ఖలీఫ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు తమ మరణానికి కొన్ని రోజుల ముందు తమ తదనంతరం ఖలీఫాను ఎన్నుకోవాలని వసియ్యత్ చేశారు. ఆ సమయంలో ఉన్నటు వంటి జమాఅత్‌కు చెందిన ప్రముఖులు కూడ అట్టి వసియ్యత్‌ను అమలు పరుస్తాము అని అంగీకరించారు.

(6) ఎందుకనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా గారు తమ జననం కంటే పూర్వమే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారు చేసిన భవిష్యవాణులన్నింటిని పూర్తిగావించారు. ఉదా॥ అతడు ధైర్యవంతుడు, అతని పేరు మహామూద్ అహ్మద్, అతని పేరు బషీర్ , అతడు త్వరత్వరగా పెద్దవాడగును వంటివి.

(7) ఎందుకనగా మనం ఎప్పుడైతే మనలను పరిశీలించుకుంటామో, అప్పుడు మనకు కేవలం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి దుఆల వలనే మనకు ఈ మేరకు ధార్మిక సేవ చేయు భాగ్యము లభిస్తుందని తెలుస్తుంది. అంతేగాకా ధార్మిక మరియు ప్రాపంచిక రంగాలలో కూడ ప్రగతిని సాదిస్తున్నామని తెలుస్తుంది. కాని మన చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి వ్యక్తులకు ఇలాంటి అవకాశం లభించడం లేదు. కావున హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి దుఆలు వారి వారసుల కోసం చేసినవి, ప్రచురించ బడినవి తప్పకుండా అవి తమ అమోదిత సంకేతాలను ఎంతో స్పష్టముగా తప్పకుండా బహిర్గతం చేయవలసి ఉండెను. ఆ దుఆల ఆమోదితం నకు ఒక ఉదాహరణ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నిలకడ, నిష్టాపరత, దైవభక్తి, ప్రార్థనలు, వ్యవస్థీకృత సామార్థ్యం, పటిష్టత, గౌరవం, నిర్మలత్వం, వీరత్వం, క్షమాగుణం, కృషి వంటి ఇతర అనే ప్రశంసనీయమైన సుగుణాలు, లక్షణాలు కల్గిఉండడం. అంతేగాకా హుజూర్ గారికి లభించే విజయాలు, సఫలీకృతములు.

(8) ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి భవిష్యవాణి అనగా "అతడు గుణగణాలలో, రూపురేఖలలో అతడు నిన్ను పోలినట్లుగా ఉండును" హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి వ్యక్తిత్వంతో పూర్తి గావించ బడింది.

(9) ఎందుకనగా ఇది దేవుని సాంప్రదాయం. అదే మనగా అన్ని కాలములలో అతడు తన దైవవాణి మరియు సువార్తల ద్వారా ఒక పవిత్రమైన సంఘాన్ని స్థాపించుతాడు. అట్టి సంఘానికి శుభములను చేకూర్చుతాడు. సహాయ సహకారములను అందిస్తాడు. అలాంటి ఒక సంఘము నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం స్థాపించినటు వంటి సంఘము. ఈ సంఘ వ్యవస్థను అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఖలీఫాల ద్వారా పటిష్టం చేశాడు.

(10) అహ్మదియ్య జమాఅత్ స్థాపన యొక్క ముఖ్యోద్దేశము ప్రపంచం మొత్తం ఇస్లాం ధర్మమును వ్యాపింపజేయడం. ఈ ఉద్దేశమును ఎంతో ఉత్సాహంగా ఎంతో నేర్పుగా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా ద్వారా అల్లాహ్ పూర్తి చేస్తున్నాడు.

(11) అల్లాహ్ తాలా యొక్క పవిత్రమైన గ్రంథపు వాస్తవాలు, ఆంతర్యములు పవిత్రులపై కాకుండా మరెవరిపై కూడ తెరుచుకోబడవు. నేటి కాలంలో హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలాపై అసంఖ్యాముగా తెరుచుకోబడుతున్నాయి. ప్రపంచంలో మరే మానవునిపై ఇంతగా తెరుచుకున్న ఉదాహరణలే లేవు. విశ్లేషణలను చదివి, చదివించుకొని, ఇతరుల నుండి విని, ఒక విశ్లేషణలు వ్రాయడం లేదా ఒకటి రెండు హాస్య కథనాలను వినిపించే పనులు చాలా మంది చేస్తుంటారు. కాని ఎవరైతే అల్లాహ్ పట్ల విధేయతను, అభిమానంను కల్గియుంటారో, ఎవరైతే దైవజనులుగా పరిగణించబడుతారో వారిపైనే అసంఖ్యాకముగా సత్యములు, ఆంతర్యములు తెరుచుకుంటాయి.

(12) ఎందుకనగా గత 23 సంవత్సరాలుగా మేము వీక్షిస్తున్నదేమనగా, హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి ప్రత్యర్థులుగా నిలిచిన వ్యక్తులు ఈ జమాఅత్ నుండి ఖిలాఫత్ వ్యవస్థను తీసివేయాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో వారు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ అయ్యదహుల్లాహ్ తాలా గారి ఖిలాఫత్‌ను వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అయినా కూడ వారు తమ ప్రయత్నంలో విఫలం చెందుతూనే , అపజయాలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇలాంటి వ్యక్తులు రాబోవు రోజులలో కూడ విఫలం చెందుతూనే, అపజయాలను ఎదుర్కొంటూనే ఉంటారు.

(13) ఎందుకనగా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి దుఆలు జమాఅత్ సభ్యుల పక్షంలో ప్రతి రోజు ఆమోదించబడుతూనే ఉన్నాయి. నేను లేఖలను పరిశీలించు కార్యమును కొంతకాలము చేపట్టాను. కావున ఈ ఆంశంను ఎంతో ఆనందముగా ఆస్వాదిస్తున్నాను. ప్రతి రోజు ఎన్నో లేఖలు హుజూర్ దుఆల ఫలితముగా మా ఫలాన లక్ష్యం నెరవేరింది. మా ఫలాన కోరిక తీరింది అని కృతజ్ఞతలు తెల్పుచూ వస్తుంటాయి.

(14) ఎందుకనగా నేను స్వయముగా నాపై మరియు నా కుటుంబ సభ్యులపై హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా గారి అనేక దుఆలు ఆమోదించబడాన్ని వీక్షించాను. మరేచోట లభించని ఎన్నో శుభములను కూడ పొందాను. ఈ సత్య జమాఅత్ 14వ రోజు నాటి పౌర్ణమిని పోలి ఉంటుంది కావున 14 సంఖ్యపైనే నేను నా ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 10 ఆగష్టు 1937)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz